# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 20, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




16లో...

## మనోహరంగా రామయ్య కల్యాణం





# పోస్టల్ శాఖలో మహామేళా

- అన్ని స్కీమ్‌లతో మహామేళా
- పెద్ద సంఖ్యలో ప్రజలను చేర్పించడమే లక్ష్యం
- నేటి నుంచి 24 వరకు మహామేళా
- పోస్టల్ ఖాతాదారులకు ఎంతో మేలు

**ఖమ్మం,ప్రభాతవార్త :** పోస్టల్ శాఖలో ఉన్న అన్ని స్కీంలను ఒకే వేదికపై తీసుకువచ్చి నూతన ఖాతాదారులను చేర్పించడంతో పాటు, పాత ఖాతాదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈనెల 20 నుండి 24 వరకు పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మేళా నిర్వహించనున్నారు. తపాల శాఖలో అందుబాటులో ఉన్న వివిధ ఖాతాలలో ప్రజలను చేర్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత తపాల శాఖ నిన్నటి మొన్నటి వరకు ఒక్కో స్కీమ్‌లతో ప్రజల వద్దకు వెళ్లగా, ఈ సారి అన్ని స్కీమ్‌లతో ప్రజల వద్దకు వెళ్లేందుకు సిద్ధమైంది.




2 లో..

## షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు కిట్‌ల పంపిణీకి.. సన్నాహాలు



- నెలవారీగా ఉచిత మందుల పంపిణీ
- ఎన్‌సిడి పోర్టల్‌లో వివరాల నమోదు
- వ్యాధిగ్రస్తుల గుర్తింపు నిరంతర ప్రక్రియ

**ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త :** షుగర్, బిపి వ్యాధిగ్రస్తులను గుర్తిం చి కిట్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం రాష్ట్ర ప్రభుత్వం చుడుతుంది. ఈ రెండు దీర్ఘకాలిక వ్యాధులు కావడంతో నివారణ చర్యల్లో భాగంగా 2022 ఆగస్టు నుంచి గ్రామాల్లోని వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారు. గుర్తించిన వారి వివరాలను ఎన్‌సిడి(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ప్రతి నెలా గ్రామాల్లో తిరిగి సదరు వ్యాధిగ్రస్తులను గుర్తించి నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పంపుతున్నారు. గుర్తించిన వ్యాధిగ్రస్తులకు కిట్‌లు అందజేయాలని ప్రభుత్వం భావించింది.




2 లో..

## గోదావరిలో పడి ఇద్దరు యువకుల గల్లంతు

- ఘటనా స్థలానికి చేరుకున్న ఏఎస్పీ, సీఐ
- గాలింపు చర్యలు ముమ్మరం
- ఎటపాక వద్ద ఘటన

ప్రభాతవార్త, భద్రాచలం

గోదావరిలో ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాచలం పట్టణం అశోక్‌నగర్, ఏఎంసీ, జగదీశ్ కాలనీలకు చెందిన ఆరుగురు యువకులు భద్రాచలం సరిహద్దున ఉన్న ఎటపాక ప్రాంతంలో గల మేడువాయి గోదావరి పరివాహక ప్రాంతంలో ఈత కొట్టేందుకు

2లో...





9లో...

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు విశేష స్పందన

# పోస్టల్ మహామేళా

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవలే భారీగా పెంచిన వడ్డీ రేట్లతో మహామేళా పేరిట ఈనెల 20 నుంచి 24 వరకు ఐదు రోజుల పాటు ప్రతి పోస్టాఫీసు పరిధిలో స్పెషల్ క్యాంపెన్ నిర్వహించి,ఎవరికీ అనుకూలమైన స్కీమ్‌లలో వారిని చేర్పించేందుకు సమాయాత్తమైంది. భారత తపాల శాఖ ఆదేశాల మేరకు నిర్వహణకు అధికారులు అంతా సిద్ధం చేశారు. ఇప్పటికే సబ్ పోస్టాఫీసుల వారీగా అధికారులు, సిబ్బందితో సమావేశమై మహామేళాను విజయవంతం చేయాలని సూచించారు. భారత తపాల శాఖ ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న వివిధ స్కీమ్‌లలో పెద్ద సంఖ్యలో ప్రజలను చేర్పించాలనే లక్ష్యంతో ఈ మహామేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తపాల శాఖ ఇప్పటికే వడ్డీ రేట్లను భారీగా పెంచిందని,పెరిగిన రేట్ల ప్రకారం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ 8.0 శాతం,సుకన్య సమృద్ధి ఖాతా 7.6,కిసాన్ వికాస్ పత్ర 7.2,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ 7.1, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ 7.0,నెలవారీ ఆదాయ పథకం 7.1,ఐదు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 7.0,మూడు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 6.9,రెండు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 6.8,ఒక సంవత్సరం టైమ్ డిపాజిట్ 6.6,రికరింగ్ డిపాజిట్ 5.8,పొదుపు ఖాతా 4.0 శాతంగా వడ్డీ రేట్లు ఉన్నాయని వివరించారు. ఆర్థిక వేయూతనిచ్చే ఈ పోస్టల్ స్కీమ్‌లను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

# షుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు కిట్‌ల పంపిణీకి సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి..)

వయస్సుతో సంబంధం లేకుండా షుగర్ వ్యాధి సంక్రమిస్తుంది. మారుతున్న జీవన విధానం, సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం, ఒత్తిడి కారణంగా షుగర్ వ్యాధి బారిన ఎంతో మంది పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా వ్యాధి వ్యాపించకుండా ఉండేందుకు అనేక నివారణ చర్యలు తీసుకుంటుంది. షుగర్ వ్యాధి బారిన పడిన వారు జీవితాంతం మందులను వాడక తప్పదు. ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. పలు సందర్భాల్లో కళ్లు, నరాలు, గుండె, కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించుకోకపోతే వ్యాధి తీవ్ర రూపం దాల్చి సమస్యలు తలెత్తుతాయి. దాహం వేయడం, నోరు పొడిగా మారడం, తీవ్రమైన అలసట, నీరసం, తరుచుగా మూత్ర విసర్జన, అధికంగా ఆకలి వేయడం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. అంతే కాకుండా రక్తపోటు(బిపి) బారిన పడే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. రక్తపోటు పెరిగినప్పుడు తలనొప్పి, సరిగా నిద్రపట్టకపోవడం, చూపు మసక బారడం, విపరీతమైన అలసట, గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తదితర లక్షణాలు కనిపిస్తాయి. గుండెకు రక్తం అందించే ధమనులు కుంచించుకుపోతాయి. ఈ లక్షణాలు ఉన్న వారు వెంటనే డాక్టర్లను సంప్రదించి నివారణ చర్యలు తీసుకుంటున్నారు. బిపిని అదుపులో ఉంచేందుకు కావాల్సిన పరీక్షలు చేయించుకుని మందులను వాడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా షుగర్, బిపి వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుండడంతో అవేర్‌నెస్ కార్యక్రమాలతో పాటు ఎప్పటికప్పుడు నివారణ చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా షుగర్, బిపి వ్యాధిగ్రస్తులను గుర్తించి కిట్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుంది. ఈ రెండు దీర్ఘకాలిక వ్యాధులు కావడంతో నివారణ చర్యల్లో భాగంగా 2022 ఆగస్టులో గ్రామాల్లోని వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారు. గుర్తించిన వారి వివరాలను ఎన్‌సిడి(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ప్రతి నెల గ్రామాల్లో తిరిగి సదరు వ్యాధిగ్రస్తులను గుర్తించి నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పంపుతున్నారు. గుర్తించిన వ్యాధిగ్రస్తులకు కిట్‌లు అందజేయాలని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో ఎన్‌సిడి కిట్‌ల రూపంలో మందులను వ్యాధిగ్రస్తులకు అందజేయనున్నారు. వైద్య సిబ్బంది బాధితుల ఇళ్లకు వెళ్లి ఉచితంగా అందజేసే కార్యక్రమానికి సాధ్యమైనంత తొందరలో శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతున్నందున సాధ్యమైనంత త్వరగా పంపిణీ చేసేందుకు సమాయాత్తం అవుతున్నారు. ఇప్పటికే గుర్తించిన మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా ఆసుపత్రుల్లో ఉచితంగా మందులను అందిస్తున్నారు. కిట్‌లు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాలకు చేరుకున్నట్లు సమాచారం. 2019లో కరోనా వ్యాపించినప్పటి నుండి వైద్య సిబ్బంది ఏదో ఒక పనిలో బిజీ బిజీగా ఉంటున్నారు. నిరంతర వైద్య కార్యక్రమాల్లో నిమగ్నమవడంతో విరామం దొరకని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం షుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు కిట్‌లను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడంతో మరోసారి వైద్య సిబ్బందికి అదనపు బాధ్యతలు పెరగనున్నాయి.

మందులను ఎలా వేసుకో వాలో కూడా వాటిపై రాశారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలు ఏ మందులు వేసుకోవాలో వ్యాధిగ్రస్తులు తేలికగా గుర్తించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇదొక మంచి అవకాశం. గుర్తించిన వారి వివరాలను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది వద్ద ఉన్నాయి. వ్యాధిగ్రస్తుల గుర్తింపు నిరంతర కార్యక్రమం. బిపి, షుగర్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ఉన్న వారు ఎవరైనా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లను సిబ్బందిని సంప్రదించి పేర్లు నమోదు చేయిం చుకోవాలని సిబ్బంది సూచిస్తున్నారు. వ్యాధులతో బాధపడకుండా ప్రభు త్వం అందజేయనున్న కిట్‌లను ఉపయోగించుకుని వ్యాధులు తీవ్ర మవ కుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

# గోదావరిలో ఇద్దరు యువకుల గల్లంతు

(మొదటి పేజీ తరువాయి..)

వెళ్లారు. వీరిలో అక్బర్ పాషా(17), వాసు(16) ఇద్దరు గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సమాచారం సేకరించారు. కాగా గోదావరి నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పాటు లోతును అంచనా వేయకపోవడం, అదేవిధంగా ఆ ప్రదేశంలో ఎక్కువశాతం రాళ్లు ఉండడంతో రాత్రి సమయంలో ఎలాంటి రెస్క్యూ చేయలేని పరిస్థితి ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. లోతును అంచనా వేయకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండడంతో అక్కడి అధికారులకు సమాచారం అందించారు.

# సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనుల సంక్షేమానికి కృషి

## పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:



బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషిచేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని గిరిజన సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు దారావత్ జైసింగ్ ఆధ్వర్యంలో సేవాలాల్ దేవాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు, గిరిజన ప్రజాప్రతినిధులతో మంత్రి ఎర్రబెల్లిని కలిశారు. ఈ నెల 26న పాలకుర్తి మండలకేంద్రంలో చేపట్టనున్న సేవాలాల్, మేరామాయాడి దేవాల నిర్మాణ భూమిపూజ కార్యక్రమంపై చర్చించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాదాన్యం కల్పిస్తూ ప్రతి పండుగను వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ బంజారాల అభివృద్ధి కోసం 3146తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పీఫ్లోర్‌లీడర్ మంగళంపెల్లి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, వెంకటనారాయణ, రవిరాథోడ్, గాంధీనాయక్, కిషన్, రాంసింగ్, రవీందర్, యాకమ్మ, కాలు, సోమ్లు, రమేష్, సరస్వతి,శంకర్,సాయికృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన సిద్దులగుట్ట

## భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాల మీద నడిచిన భక్తులు

## గెలుపు ఆశీర్వాదంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : హర.. హర.. మహాదేశ శంభోశంకర.. శివోహం.. శివోహం.. కోరిన కోరికలు తీర్చే కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులు చేసిన నినాదాలతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణలతో మారుమోగిపోయింది. రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన సిద్దేశ్వరాలయంలో నాలుగురోజులుగా జరిగిన స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం.. గెలుపు ఆశీర్వాదంతో ఘనంగా ముగిసాయి. శనివారం అర్ధరాత్రి వేలాదిమంది భక్తుల మధ్య లింగోద్భవ పూజ నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్దులగుట్ట జనసంద్రమైంది. ప్రధాన పూజారి ఓం నమఃశివాయ ఆధ్వర్యంలో ఉదయం 5గంటలకు అష్టదిక్పాలక బలిహరణ, అగ్నిపూజ, బలిపూజ నిర్వహించడంతోపాటు అర్చనలు, అభిషేకాలు చేశారు. మొదట ఓం నమఃశివాయ సహచర పూజారులతో కలిసి అగ్నిగుండల వరకు చేరుకుని హరహరమహాదేవ శంభోశంకర అంటూ నిప్పులపై నడిచారు. అనంతరం భక్తులు సైతం నిప్పులపై నడిచి వారి భక్తిభావాన్ని చాటుకున్నారు.

–ప్రశాంతవాతావరణంలో ఉత్సవాలు..:

సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఈవో వంశీ పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. వేడుకల విజయవంతంలో పోలీసు, రెవెన్యూ, వైద్య, దేవాదాయ శాఖ అధికారులు, ఎన్‌సీసీ, ఆర్‌ఎస్‌ఎస్ వలంటీర్ల కృషి ఎంతో ఉందని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నీల శైలజ యాదగిరి, నీల శ్రీనివాస్, మినలాపురం శ్రీనివాస్, కరికె కరుణాకర్, శేఖర్‌రెడ్డి, ఓంనమఃశివాయ, రాజేందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బానుచందరన, సదాశివుడు, మధు, కనకయ్య, శాశ్వత కల్యాణ మండప నిర్మాన దాత సదాశివరావు, లైటింగ్, స్టేజీ డెకరేషన్ దాత భద్రయ్య, ఏసీపీ దేవేందర్‌రెడ్డి నేతృత్వంలో సీఐ నాగబాబు, ఎస్ఐ సృజన్‌కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

–విరాళాన్ని ప్రకటించిన దాత సదాశివరావు

సిద్దేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి దాత సదాశివరావు రూ.10లక్షల విరాళం ప్రటించారు. గతంలో సదాశివరావు ఆలయ అభివృద్ధికి 35లక్షల విరాళం ఇవ్వగా ప్రస్తుతం పదిలక్షలు ప్రకటించారు.

విజయవంతంపై హర్షం..:

సిద్దేశ్వరాలయంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ఆదివారం అగ్నిగుండాలు, గెలుపు ఆశీర్వాదంతో ముగిసినట్లు ఆలయ వర్గాలు ప్రకటించాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివకళ్యాణాన్ని విజయవంతం చేసిన అన్నివర్గాల ప్రజలు, భక్తులు ఆలయ సిబ్బంది, నాయకులు, పోలీసులు సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి వైద్య ఆరోగ్య సిబ్బందికి, వాలంటీర్లకు ఆలయ ఈవో వంశీ, సర్పంచన సతీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సావాల జయప్రదంపై నిర్వాహకులు హర్షం వ్యక్తంచేశారు.



# పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట

## రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 19:

తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధతను, ప్రవర్తతోను పిల్లల భవిష్యత్తు బంగారు మయం కాగలదని రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కీర్తి శేషులు జన్నారపు హనుమయ్య కమల విగ్రహ ఆవిష్కరణ సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పి చైర్మన్ మారెపల్లి సధీర్‌బాబులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జన్మించిన హనుమయ్య దంపతులు తమ నలుగురు కుమారులను శ్రద్ధతతో క్రమ శిక్షణతో పెంచడం ద్వారా ఆ నలుగురు కొడుకులు ప్రయోజకులు అయ్యారని అన్నారు. తల్లిదండ్రులే పిల్లలకు తొలి గురువులు అని, వారి పెంపకమే వారి భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతి రావు, సంగ సంపత్, సుమన్ రావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుకుమార్, హనుమయ్య కుటుంబ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చిట్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

హిందూ ధర్మ పరిరక్షకుడిగా చరిత్ర పుటల్లోకి ఎక్కిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరే కులసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు రాజేందర్, రంపిస రవీందర్, ల్యాండ్ శంకర్ రావు, సాంభశివరావు, లింగారావు, బిజిగిరి సాంభయ్య, శ్రీనివాస్, రాజీరు, లటిక రాజు, శ్రీనివాస్, సాంభయ్య, రాజేందర్, రాజు, రాజేశ్వరరావు, వీరస్వామి, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ పరీక్షలు

*కార్పొరేషన్ ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

పట్టణంలోని పివి నరసింహారావు పార్క్‌లో ఆదివారం కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ఎల్లో నుంచి 32మంది, నారింజ 10, ఆకుపచ్చ5, నీలం 5, హెర్బల్ 2, బ్రౌన్ 5, 1 ఐదు క్యూ కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలను బ్లాక్ బెల్ట్ ఎగ్జామినర్ తెలంగాణా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి శరత్ చంద్ర



విజేతలను అభినందించారు. కరాటే మాస్టర్లు కాసిం షేక్, బ్లాక్ బెల్ట్ 7వ డాన్, ఆరిఫ్ షేక్, బ్లాక్ బెల్ట్ 5వ డాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు



శిక్షణ పొందారు. కరాటే పరీక్షలకు హాజరైన విద్యార్థులు పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారు.

## నేడు సాయిబాబా మందిర వార్షికోత్సవం

*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి షిర్డి సాయిబాబా మందిరం ముస్తాబైంది.సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ యర్రా నాగార్జున్ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలు, ఆనందోత్సాహాలతో నిర్వహించనున్న నేపథ్యంలో ఆలయాన్ని అన్ని రంగాలలో ముస్తాబు చేసి విద్యుదీపాలతో ముంచెత్తారు.ఈ వేడుకలలో భాగంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ నాగార్జున్, ఆలయ పూజారి తాళ్ళూరి జనార్దన్ కోరారు.25వ వార్షికోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు వారు వెల్లడించారు.

## చెన్నూరులో దారుణ హత్య

### చేతబడి నెపంతోనే ఈ హత్య అంటున్న స్థానికులు



*కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పాటిబండ్ల శ్రీను దారుణ హత్యకు గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి.. పాటిబండ్ల శ్రీను (52) ఉప్పలమ్మ పూజారిగా పని చేస్తుఉంటాడు. అదే గ్రామానికి చెందిన పాటిబండ్ల శివ ఆదివారం రంగాపురం రోడ్డులో వరి పైరుకు మందు స్ప్రే చేసే క్రమంలో శివ అతని వద్దకు వచ్చి శ్రీను అనే వ్యక్తిని వేట కొడవలితో దారుణంగా నరికి చంపేశాడని శ్రీను పొలంకు మందు కొట్టే కుర్రాడు తెలిపాడు. శ్రీనును చంపిన శివ పరారీలో ఉన్నాడు. కేవలం చేతబడి చేస్తారు అనే ధోరణితో ఈ హత్య చేసినట్టు పలువురు అంటున్నారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సర్పంచ్ కాటమనేని నాగయ్య మృతిపట్ల సంతాపం

*కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు తండ్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కాటమనేని నాగయ్య మృతిపట్ల పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దబోయిన దుర్గా ప్రసాద్, వైకుంఠ బాబురావు, ఆళ్ళ వెంకటేశ్వరరావు, కాటమనేని కృష్ణారావు, రాయి నాగేశ్వరరావు, చప్పిడి నాగేశ్వరరావు, తదితరులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా ఛత్రపతిశివాజీ జయంతి వేడుకలు

*ఖిలావరంగల్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:*

భారతీయ ధర్మాన్ని కాపాడిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఆయన జయంతిని పురస్కరించుకొని ఆదివారం శంభునిపేట జంక్షన్‌లో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగశాయిపేట,శంభునిపేట యూవత ఆధ్వర్యంలో ఛత్రపతిశివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి శ్రీనాద్, రావుల నరేష్, కృష్ణ, బూర సంతోష్, ఎల్లగౌడ్, మోహన్, నవీన్,రాజు,సంయుక్త, రుద్రాన్ష్, రమేష్,రవికుమార్, ప్రశాంత్, ఆరేకటిక కులస్థులతో పాటు యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధికారి ప్రతినిధిగా ఎన్నికైన వజినేపల్లి



*వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డుకు చెందిన వజినేపల్లి చక్రవర్తి(చక్రధరరావు) ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధికార ప్రతినిధిగా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య నాయకులు చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

## కారు, ఆంబులెన్స్ ఢీ-తృటిలో తప్పిన ప్రమాదం

*వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీలోని శాంతినగర్ వద్ద కారు, ఆంబులెన్స్



ఢీకొట్టడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఖమ్మం వైపు నుంచి వెళుతున్న ఆంబులెన్స్ శాంతినగర్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న కారును అతివేగంగా ఢీకొట్టడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఆంబులెన్స్‌లో తీసుకెళుతున్న పేషెంట్స్‌ను స్థానికులు వెంటనే 108 ఆంబులెన్స్‌ను పిలిపించి గాయపడ్డ వ్యక్తిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో ప్రమాద సంఘటనపై కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ప్రమాద సంఘటనపై కొణిజర్ల ఎస్సై శంకర్‌రావు కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతికి సండ్ర సంతాపం

*సత్తుపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*

సికింద్రాబాద్ కంటోన్మెంట్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి. సాయన్న గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉంటూ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. కిడ్నీ, తదితర వ్యాధులతో యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఐదు దఫాలుగా గెలిచి ఎన్నో పధవులు అనుభవించి ప్రజలకు పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజలకు సేవలందించి మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయనతో ఎమ్మెల్యే సండ్రకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనది అని మంచి వ్యక్తిని కోల్పోయామని ఆయన అన్నారు. సాయన్న కుటుంభ సభ్యులకు ఎమ్మెల్యే సండ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

## సీపీఐ శాఖ మాజీ కార్యదర్శి లక్ష్మారెడ్డి మృతి

*చింతకాని, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*



కోమట్లగూడెం సీపీఐ పార్టీ గ్రామ శాఖ మాజీ కార్యదర్శి అవులూరి లక్ష్మారెడ్డి (52) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి లక్ష్మారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ.... లక్ష్మారెడ్డి కోమట్లగూడెం గ్రామంలో అంకిత భావంతో పనిచేసి సీపీఐ పార్టీ నిర్మాణానికి కృషి చేశాడన్నారు. సుమారు 10సంవత్సరాల పాటు సీపీఐ శాఖ కార్యదర్శి పనిచేసి ఎన్ని ఆటుపోట్లు ఎదురైన, సీపీఐ పటిష్టతే ధ్యేయంగా నిబద్ధతతో పనిచేసాడన్నారు. పార్టీ ఇచ్చే ప్రతి పిలుపులో చురుకుగా పాల్గొనే లక్ష్మారెడ్డి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే మనం అమరులకిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, తెరాస నాయకులు బాబుల్‌రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

మాదిగల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగడిమాండ్ చేశారు.ఈ నెల 27,28 తేదీల్లో ఖమ్మంలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలు విజయవంతం కోరుతూ ఆదివారం ముచ్చర్ల,జాస్తిపల్లి,కొత్తలింగాల,పొన్నెకల్లు, పింజరమడుగు, తాళ్ళగూడెం తదితర గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించి మాదిగలను చైతన్య పరిచారు.సభలు విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను లాంఛనంగా ఆవిష్కరించారు.అనంతరం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని,లిడ్ క్యాప్ భూములను సంరక్షించి లెదర్ పార్కులను అభివృద్ధి చేసి యువతకు ఉపాధికల్పించాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ రంగాలలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.పెరిగిన జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 20శాతం రిజర్వేన్లు పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ మాదిగ, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ కనకపుడి వీరస్వామి మాదిగ, వైరా నియోజకవర ఇన్‌చార్జీ సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ, ముత్తయ్య, నాగులు, వెంకన్న, ఆనందరావు, శ్రీను, నాగరాజు, సంతోష్, వెంకన్న, కనకపుడి దుర్గమ్మ, వెంకటలక్ష్మీ, అప్పమ్మ, సువార్త బుచ్చమ్మ, సుజాత, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్లను తొలగించాలి

*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*



రైతులు వ్యవసాయ పంపుసెట్ల వద్ద ఆటోస్టార్టర్లు వాడడం వలన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడి కాలిపోతున్నాయని కామేపల్లి మండలం కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏడిఈ వైవి ఆనంద్‌కుమార్ ఆదివారం తెలిపారు. తద్వారా విద్యుత్, సాగునీరు వృథా అవుతుందన్నారు.వాటిని అరికట్టేందకు కామేపల్లి మండల రైతులు స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్లు తొలగించాలని ఆయన కోరారు.ఈ మేరకు ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నట్లు వెల్లడించారు.




# ప్రభుత్వ విప్ రేగాను కలిసన రైతులు

<u>*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:*</u>
ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన రైతులు కలిసి ఏనిక గురువయ్య చెరువులో పూడిక తీత పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి నీరు మత్తడి ద్వారా వృధాగా బయటకు పోతుందని, జలం నీలుపుదలలో భాగంగా చెరువు పూడిక తీతపనులు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సకిని బాబురావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులందరూ హైయ్యర్ పెన్షన్ ఆప్షన్ ఉపయోగించుకోవాలి

**-మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి**

<u>*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:*</u>



మణుగూరు ఆర్టీసీ డిపో పరిధిలో పని చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులందరూ హైయ్యర్ పెన్షన్ ఆప్షన్‌ను ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ టి.స్వామి అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగులందరూ హైయ్యర్ పెన్షన్ కోరుకునే వారు తమ ఆప్షన్ ఫారమ్ పూర్తి చేసి పీఎఫ్ కార్యాలయానికి నేరుగా ఈ నెల 30 లోపు చేరేలా పంపాలన్నారు. అప్పటి వరకు వేచి ఉండకుండా వెంటనే ఆప్షన్ పీఎఫ్ ఆఫీసుకు పంపాలని సూచించారు. తమ ఆప్షన్ పారమ్ ఉద్యోగి వ్యక్తిగతంగానైనా, రిజిస్టర్ పోస్టు ద్వారా పంపవచ్చు అన్నారు. పూర్తి వివరాలు డిపోలో సంప్రదించాలని కోరారు. ఆర్టీసీలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా తమ ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందని ఆయన అన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేడు సింగరేణి స్కూల్స్ అథ్లెటిక్స్ మీట్ ప్రారంభం

**-మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్**

<u>*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:*</u>



ఈ నెల 20న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నుందు ఉదయం 9 గంటలకు అన్ని ఏరియాల సింగరేణి స్కూల్స్ విద్యార్థులకు అథ్లెటిక్స్ మీట్ నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ డి.రాంచందర్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే అన్ని ఏరియాల సింగరేణి స్కూల్స్ విద్యార్థులను, పీఈటీలను ఆహ్వానించి చడం జరిగిందన్నారు. సింగరేణీయూలు వారి కుటుంబ సభ్యులు, అన్ని యూనియన్ల ప్రతినిధులు, పట్టణ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం

<u>*జఫర్‌గడ్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :*</u>
మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మల్లికార్జునస్వామి దేవస్థానంలో మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ నూకల మల్లేశ్ ఆధ్వర్యంలోనిర్వహించిన మల్లికార్జున కళ్యాణ మహోత్సవం వేదపండితులు, మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. కళ్యాణం తిలకించేందుకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు. ముక్య అతిథిగా జడ్పీటీసీ ఇల్లందుల బేబిశ్రీనివాస్ హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ నాగరాజు, ఉపసర్పంచ్ రేణుక సతీష్, మాజీ ఎంపీటీసీ మల్లం శ్రీనివాస్, శ్రీనివాస్, కుంబోజు మాధవ్, జోగుస్వామి, సింగిరెడ్డి మాధవులు, సత్యనారాయన, పాపాయ్య, రాజకొమురెల్లి పాల్గొన్నారు.

# బ్రాండ్ రైస్ అని కొంటే పొరపాటే

**-రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి వినియోగదారులకు అంటగడుతున్నట్లు సమాచారం**

**-పబ్లిక్‌గా అమ్మకాలు.. తనిఖీలు మాత్రం నిల్**

<u>*మణుగూరు రూరల్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*</u>
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణానికి చెందిన కొంతమంది వ్యాపారులు మిల్లర్లతో కుమ్మక్కై కల్తీ దందా కొనసాగిస్తున్నారు. ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న రేషన్ బియ్యాన్ని మిల్లుల్లో రీసైకింగ్,పాలిష్ చేస్తున్నట్లు సమాచారం. నాణ్యమైన బియ్యం పేరుతో బ్రాండ్ రైస్ బ్యాగులో నింపి వివిధ బ్రాండ్ల రూపంలో అమాయక ప్రజలకు అమ్మిసొమ్ము చేసుకుంటున్నారు. మరి కొంతమంది వ్యాపారులు బ్రాండెడ్ బియ్యాన్ని




సైతం కల్తీ చేస్తున్నారు. ఇంటికి వెళ్లగానే ఈ బియ్యం వండగా ముద్దగా మారడం,వాసన రావడం జరుగుతుందని ఎవరికి చెప్పుకోవాలో తెలియక వినియోగదారులు లబోదిబోమం టున్నారు. ఇలా పట్టణంలో అనేక మంది వినియోగదారులు బియ్యం విషయంలో మోసాలకు గురవుతున్నారు.25 కిలోల బస్తా అని చెబుతున్నప్పటికి ..తూకం విషయంలోనూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దీనిపై ప్రశ్నించే వారు లేకపోవడంతో కొంతమంది వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బ్రాండెడ్ రైస్ ప్యాకెట్లు విక్రయిస్తున్నారు. ఇంకొందరు యథేచ్ఛగా ఇళ్లలో,షాపులోనే బస్తాలను మిషన్లతో తయారు చేస్తూ కల్తీ దందా కొనసాగిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ.. బ్రాండెడ్ బ్యాగుల్లో నింపుతూ అమ్మకాలు చేపడుతున్నట్లు సమాచారం. మణుగూరు నుండి ప్రతి రోజు సుమారు 4.000క్వింటాల వరకు బియ్యం అమ్మకాలు జరుగుతున్నట్లు అంచనా. ఈ విధంగా చూసుకుంటే రోజుకు వేలలో,నెలకు లక్షలో వ్యాపారులు అక్రమంగా ఆర్జిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు కూడా తనిఖీలు నిర్వహించకపోవడంతో వీరి వ్యాపారం మూడుపూలు.. ఆరుకాయలుగా కొనసాగుతోంది. వినియోగదారులు మాత్రం దోపిడికి గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మల్లన్న కళ్యాణోత్సవం

<u>*జనగామ టౌన్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :*</u>



జనగామ జిల్లాకేంద్రం లోని స్థానిక మల్లన్న దేవాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించినట్లు అఖిలభారత యాదవ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ హాజరై మల్లన్న కళ్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర క్యాలెండర్‌ను ఎంపి ఆవిష్కరించారు. ఈసందర్భంగా యాదవసంఘం నాయకులు ఎంపీని కలిసి సంఘం భవన నిర్మాణంకోసం సహాయం అందచేయాలని కోరగా వెంటనే రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారనానరు. కార్యక్రమంలోమున్సిపల్ వైస్‌చైర్మన్ రాంప్రసాద్, సంఘం జిల్లా కోకన్వీనర్ సాదం రాజయ్య, పట్టణ గౌరవ అద్యక్షులు కానుగంటి ముత్తయ్య, పట్టణ అధ్యక్షులు కానుగంటి శేఖర్, సంఘం జిల్లా నాయకులు ఆర్.మల్లయ్య, ఆర్.శ్రీశైలం, బనుక శివరాజ్‌యాదవ్, కూకట్ల మల్లయ్య, పులిగిల్ల మధు, కాశీ, అశోక్, మల్లయ్య, చంద్రయ్య, రాజు, గాజుల శేఖర్, తొట్టెనరేందరన, దండెబోయిన ధర్మేందర్, మారబోయిన ప్రకాష్, అశోక్,రాజేష్, శ్రీనివాస్‌తోపాటు కులసంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ శోభాయాత్రను అడ్డుకున్న పోలీసులు..

<u>*జనగామ కల్చరల్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :*</u>
మహారాజా శ్రీ చత్రపతి శివాజి 393వ జయంతి ఉత్సవాలను ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక చౌరస్తాలోగల మహారాజా శ్రీ చత్రపతి శివాజి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసంపల్లి లింగాజి, జిల్లానాయకులు మోర్తాల ప్రభాకర్, దుదాటి శ్రీను, అన్నోజి, మోహన్, ప్రవీణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**-చత్రపతి శివాజీ శోభాయాత్రను అడ్డుకున్న పోలీసులు..:**

ఛత్రపతి శివాజీ శోభాయాత్రను జనగామ పోలీసులు అడ్డుకున్న సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని జనగామ రైల్వేస్టేషన్‌నుంచి నిర్వహిస్తున్న శోభాయాత్ర ర్యాలీకి డీజె పర్మీషన్ లేదని పోలీసులు ఆపడంతో జనగామలోని నెహ్రూపార్కు మెయిన్‌రోడ్డుమీద కూర్చుని నిరసన తెలిపారు. హిందూసంఘం నాయకులు, పోలీసుల చర్చల అనంతరం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తగా ర్యాలీ తీయాలని పోలీసులు తెలుపడంతో ర్యాలీని నిర్వహించారు.



# గురుకుల వసతిగృహ సంఘటనపై ఆర్సీవో విచారణ

## నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తానన్న అధికారిణి జ్యోతి





మధిర, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

మధిర పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల వసతి గృహంలో చోటుచేసుకున్న సంఘటనలపై ఆదివారం జిల్లా గురుకుల పాఠశాల రీజనల్‌కో ఆర్డినేటర్ జ్యోతి విచారణ నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినమైన శనివారం వసతి గృహంలో 10వ తరగతి విద్యార్థులు విద్యార్థినీలను ప్రిన్సిపల్ నజీమా విచక్షణ రహితంగా కొట్టిన సంఘటనపై ఆమె విద్యార్థులతో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో వేరువేరుగా సమావేశమయ్యారు. ఈ సందరబనంగా దాద్యార్థులు వసతిగృహంలో నెలకొన్న సమస్యలను ఏకరువుపెట్టారు. ప్రధానంగా తమకు సరైన ఆహారం అందించడం లేదని, కాంట్రాక్టులు తీసుకున్న వ్యక్తులు కూరగాయాల మెనూ ఆహారం పదార్థాలు సరిగా సరఫరా చేయడం లేదని దీంతో తమకు నాణ్యత లోపంతో కూడిన ఆహారం అందిస్తున్నారని ఫిర్యాదు చేశారు. పాఠశాలలో వసతి గృహంలో విద్యార్థినీల సంఖ్య అధికంగా ఉండటం వల్ల కావల్సిన మేరకు మౌలిక వసతులను కల్పించడంలో ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకున్న పరిస్థితుల మేరకు చదువకుంటున్నామని, ఎక్కువ సమయం ఇతర పనులు చేసుకోవడానికి సరిపోతుందని పేర్కొనడం గమనార్హం. ప్రిన్సిపాల్ తమను అకారణంగా కొట్టిందని, మా తల్లిదండ్రులే మమ్మల్ని ఈ వయస్సులో ఇలా కొట్టరని ఒకరిద్దరు విద్యార్థులు కన్నీటి పర్యంతమైయ్యారు. విద్యాబోధనలో పాఠ్యాంశాల విపులీకరణలో ఉపాధ్యాయులు బాధ్యతలను విస్మరిస్తున్నారని, టైంపాస్ చేస్తున్నారని ఉపాధ్యాయుల మధ్య సమన్వయం, సఖ్యత లేకుండా ఉండడం వలన తమకు గురుకుల పాఠశాలలో వసతి గృహంలో ప్రభుత్వం కల్పించిన రీతిలో ఏవి అందడం లేదని విద్యార్థినీలు ఆర్సీవో జ్యోతి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు సిబ్బందితో సమావేశమైన ఆర్సీవో విద్యార్థులకు తనకు వెలిబుచ్చిన పలు అంశాలపై ప్రశ్నలను స్పందించారు. విద్యార్థుల పట్ల ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కారాదని, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్సీవో ఆదేశించారు. ప్రిన్సిపాల్ నజీమాను సంఘటనపై వివరణ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలను తాను సొంత పిల్లల చూసుకుంటున్నానని చదువులో వెనుకపడ్డారని ఆవేదనతో తాను కొట్టినట్లు వివరణ ఇవ్వడంతో ఆమెను ఆర్సీవో తీవ్రంగా మందలించారు. విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెరిగేలా వారికి సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సంఘటనపై విచారణ నిర్వహించినట్లు ఈ మేరకు నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆర్సీవో జ్యోతి తెలిపారు.

# ఆరెస్టులతో ప్రశ్నించే గొంతుకను ఆపలేరు: వైఎస్ఆర్ టిపి



మధిర, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రశ్నించే హక్కును కాలరాసే విధంగా ప్రజాస్వామ్యానికి తూట్లు పడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వైఎస్ఆర్, టీడీపీ మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ మద్దెల ప్రసాద్‌రావు ఆదివారం విమర్శించారు. మధిర నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాజకీయ పార్టీ అధినేతగా ప్రజల ముందుకువచ్చి ప్రజల సమస్యలతో పాలకులను ప్రశ్నించడంను తప్పు పట్టడం సిగ్గుచేటన్నారు. ప్రజల పక్షాన అలుపెరగని బాటసారిగా పాదయాత్రతో ప్రజల ముందుకు వచ్చిన తన దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రభుత్వాన్ని నిలదీయడం తప్పెల అవుతుందని ప్రశ్నించారు. కేవలం మహబూబాబాబద్ ఎమ్మెల్యేపైన విమర్శనాస్త్రాలు సందించారన్న ఆరోపణతో అదికార పార్టీ తమ నాయకురాలు వైఎస్ షర్మిలను అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. శాసన సభ్యునిగా ఉన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై అనేక అవనీతి ఆరోపణలు ఉన్నాయని, గతంలో అనేక కేసులు నమోదయ్యాయయని అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తిని చట్టం మాటున కాపాడుతూ వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, ప్రత్యామ్నాయంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ప్రజలు గుర్తించి తెలంగాణాలో వైఎస్ షర్మిల చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావడంతో టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆందోలన మొదలైందన్నారు. తక్షణమే తమ నాయకురాలిని బేషరతుగా విడుదల చేయాలని ఆమెపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఆమె నిర్వహించే పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి, సామినేని రవి, షేక్ మౌలాలి, ఐలూరి ఉమా మహేశ్వర్‌రెడ్డి, వేమిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా కబడ్డి పోటీలు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :





మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కబడ్డీ పోటీలు ఆదివారం 2వ రోజుకు చేరుకున్నాయి. రాజులదేవరపాడు జట్టుపై తెల్లపాలెం, బీమరవరం జట్టుపై మోటమఱ, అడవిమద్దులపల్లి పై కల్లూరు జట్టు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌జెకె ఎం డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వేమిరెడ్డి నాగిరెడ్డి, ఆలయ చైర్మన్ సిలివేరు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, శాగం లక్ష్మీకుమార్‌రెడ్డి, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ బొగ్గుల వీరారెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, సిలివేరు వాసు, బండారు వెంకటరావు, తల్లపురెడ్డి రామిరెడ్డి, శీలం వెంకటరెడ్డి, పీఈటీలు గూడూరు సత్యనారాయణరెడ్డి, సంద్రు విజయభాస్కర్, తల్లపరెడ్డి గోపిరెడ్డి, గొల్లపల్లి గోపి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలు



చింతకాని, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలు ఆధివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కొండ గోపి మాట్లాడుతూ.... హిందువుల ఆరాధ్యదైవంగా పిలవబడుతూ హిందూ కాష్యాయ వీరులకు పూర్తిగా నిలిచి 16సంవత్సరాల వయస్సులోనే కోటను జయించిన వీరుడు మరాఠా ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన కొనియాడారు. బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..... శివాజీ లాంటి ధైర్య సాహసాలను, దేశభక్తిని హిందూ భావజాలం నేటి యువత అందరిలో ఉండాలన్నారు. తన పరిపాలనలో నీచులు మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే అతి కిరాతకంగా శిక్షించే వాడని, మహజలలకు ఎంతో ధైర్యంగా, ఒక పెద్ద అన్నగా శివాజి ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా ప్రధాన కార్యదర్శిలు అమరనేని విజయ్, సతీనపల్లి గోపి, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, బక్క శ్రీను, బుతూ అధ్యక్షులు కందిమల్ల నాగేశ్వరరావు, జొన్నలగడ్డ రామారావు, ఉపేందర్, గోపి, శివ, మహేష్, ఆలేటి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాం ఏర్పాట్లకు కృషి చేస్తా: నన్నపునేని



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్

శ్రీ ఛత్రపతి శివాజీ యువసేన రాజు పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఛత్రపతి శివాజీకి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ పౌరుషానికి, ఆత్మాభిమానానికి ప్రతీక అని ఆయన పరిపాలన విధానం రాజనీతి అని ఎమ్మెల్యే కొనియాడారు. శివాజీ మహారజ్ ఏ ఒక్క కులానికి మతానికి సంబందించిన వారు కాదని వారు భారతమాత ముద్దుబిడ్డ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతే కాకుండా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద తన స్వంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రాజుపటేల్ గత ఆరు సంవత్సరాల నుండి శివాజీ మహారాజ్ యొక్క వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా అభినందించారు. అనంతరం స్థానిక పెద వృద్దులకు, వికలాంగులకు 25 కిలోల సన్నబియ్యం బస్తాలను పంపిణి చేయడంతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్‌జోషి, రైల్వేజెడ్ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, టెంపుల కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, శివాజీ మహారాజ్, యువసేన యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరపుత్రుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

393వ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను వరంగల్ మహానగరం 28వ డివిజన్ అధ్యక్షులు వెనిశెట్టి రోహిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిన్నవారి వీధిలో ఛత్రపతి శివాజీ మహారజ్ శోభా యాత్ర ర్యాలీ నిర్వహించగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నివాళ్లు అర్పించారు. ప్రదీప్‌రావు మాట్లాడుతూ మరాఠీ వీరుడిగా పేరుగాంచిన చిత్రపతి శివాజీ మొఘలుల సామ్రాజ్యాన్ని ఎదిరించి, వారిని గడగడలాడిం చిన ధీరుడని కొనియాడారు. మొఘలుల దురాక్రమనలకు ఎద్దురొడ్డి, వారిని ఎదురించి హిందు సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు. ఆనాడే సమానత్వ సాధనకు ప్రజా సంక్షేమం కోసం కృషి చేశారని భారతమాత ముద్దుబిడ్డ అయిన శివాజీ జీవిత చరిత్ర మనందరికీ స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా శివాజీ న్యాయం, సత్యం, దేశ విలువల కోసం నిలబడే వ్యక్తిగా వారి ఆశయాలను యువత అనుసరించాలన్నారు.




## ట్రాక్టర్ - బస్సు ఢీ

**- వ్యక్తికి గాయాలు**

**- ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసిన ఎస్సై**

*చంద్రుగొండ, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*



ట్రాక్టర్ - బస్సు ఢీ కొట్టిన ఘటనలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి గాయపడిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై విజయలక్ష్మీ తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మచిలిపట్నం డిపోకు చెందిన బస్సు కొత్తగూడెం నుంచి మచిలీపట్నం వెళ్తుండగా చంద్రుగొండ మండలం దామచర్ల మద్దుకూరు గ్రామాల మధ్యలో రాగానే అదే సమయంలో లింగగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ భద్రాచలం నుంచి లింగగూడెం వెళ్తుండగా ట్రాక్టర్ బస్సు పక్క పక్కనే వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ బస్సుని మధ్య భాగంలో ఢీ కొట్టడంతో ట్రాక్టర్ వీల్ విరిగి అదే సమయంలో దామరచర్లగ్రామానికి చెందిన బత్తుల గోపాల్ ఇంటికి వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ వీల్ విరిగి సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిపై పడటంతో గోపాల్ అనే వృద్ధుడికి కాళ్లకు తలకు గాయాలయ్యాయి. ట్రాక్టర్ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాలను ఢీకొని పల్టీ కొట్టింది. సంఘటనా స్థలాన్ని ఎస్సై హుటాహుటిన చేరుకొని గోపాల్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ట్రాక్టర్ వల్లనే ప్రమాదం జరిగిందని గుర్తించి ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అంగరంగవైభవంగా శివపార్వతుల కల్యాణం

**- పాల్గొన్న ఎమ్మెల్యే రాములు నాయక్**

*జూలూరుపాడు, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో వేంచేసి ఉన్న కాకతీయుల కాలం నాటి ఉమా సోమలింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాలొనగని పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభునయలు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పూజారి మధుకుమార్ శర్మ, ఎంపీపీ లావుడ్యా సోనీ, సర్పంచ్ బదావత్ పద్మ, ఎంపీటీసీ స్వాతి, ఎల్లంకి సత్యనారాయణ, పొన్నెకంటి సతీష్‌కుమార్, మాచినేని సత్యనారాయణ, రామిశెట్టి రాంబాబు, చౌడం నరసింహారావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్టు మృతికి ఎంపీ నామా నివాళి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*



ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌తో కలిసి జూలూరుపాడు మండలంలో పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన పర్యటనలో భాగంగా ముందుగా గుండెపుడి గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ గాదె నిర్మల కుటుంబాన్ని, సీనియర్ జర్నలిస్టు, కాళ్లూరి వెంకటేశ్వర్లు కుమారుడు యతిరాజ్‌కుమార్ మృతికి నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. గాదె సీతారామయ్య కుటుంబాన్ని వెంగన్నపాలెం గ్రామంలోని భోగిని చిన్నకేశవులు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, కొమ్మిని పాండురంగారావు, గోపాల్ దాస్ కృష్ణమూర్తి, ఎంపీపీ లావుడ్యా సోనీ, రైతుబందు మండల అధ్యక్షుడు యదళ్లపల్లి వీరభద్రం, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, స్థానిక సర్పంచ్ బానోత్ నరసింహారావు, వెంగన్నపాలెం సర్పంచ్ గలిగే సావిత్రి, సాయిరాంతండా సర్పంచ్ బదావత్ రోజా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి నున్నా రంగారావు, చౌడం నరసింహారావు, మోదుగు రామకృష్ణ, యల్లంకి పుల్లయ్య, గాదె కృష్ణయ్య, రోకటి సురేష్‌లు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలు

**- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు**

*పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ ఏరియాలో ద్విచక్రవాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో బానోత్ మౌనిష్ అనే పదేళ్ల బాలుడికి గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ సహాయంతో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం. కొత్తగూడెం చిట్టిరామవరం నుంచి బైపాస్ రోడ్డులో కిన్నెరసాని వెళ్తుండగా నవభారత్ కంపెనీ వద్ద డివైడర్ క్రాస్ చేస్తున్న క్రమంలో వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరికి స్వల్పంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## కుమ్మరి కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమెనమల్యే వనమా

*పాల్వంచ, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*



కుమ్మరి కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అనానరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుమ్మఇర ఆత్మీయ సమ్మేళనం స్థానిక వర్తక సంఘం భవనంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బానిస శంకర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కులాల ప్రాతిపదికన కళాకారులకు సంఘాలకు చేయూత ఇవ్వడమే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలన సాగిస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలగాణ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. సంఘ భవన నిర్మాణం కోసం కావాల్సిన స్థల కేటాయింపు సంబంధిత అధికారులతో మాట్లాడి జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కుమ్మర సంఘం రాష్ట్ర మహిళా అద్యక్షురాలు మల్లెల ఉషారాణి, రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతిరావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, రాజలింగం, మెద రేణుక, చెరుకుపల్లి ఉపేంద్ర, కోడుపలిలన సత్యనారాయణ, ఉరితీ వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, బత్తుల వీరయ్య, మండె వీరహన్మంతరావులు పాల్గొన్నారు.

## ఓట్లకోసమే సంక్షేమ పథకాలు..!

**-అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్**

**-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, ఫిబ్రవరి19ప్రభాతవార్త :*

నిధులతో సంక్షేమ పథకాలు అని పేర్లు పెట్టి తెలంగాణ ప్రజల ప్రాణాలు తీస్తు ఓట్లకోసం సంక్షేమ పథకాలు తీసుకవచ్చిన కేసీఆర్ అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి, లింగంపల్లి గ్రామంతోపాటు మండలకేంద్రంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో దళితబంధు అనే పేరుతో దళితులను, గిరిజనబంధువు అనే పేరుతో గిరిజనులను, నిరుద్యోగ భృతిపేరుతో నిరుద్యోగులను, ఉద్యోగాల పేరుతో చదువుకున్న విద్యార్థులను, గొర్రెల పేర్లతో గొల్లకురుమలను, రుణమాఫీ, ఉచిత ఎరువులు అంటూ రైతులను, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అంటూ పేదప్రజలను, అభివృద్ధి పేరుతో పూర్తిగా తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఏకైక వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ అని విమర్శించారు. దేశం నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలో ఐదవ ఆర్థికశక్తిగా ఎదిగి ప్రపంచానికి నాయకత్వం వహిస్తున్న తరుణంలో మరొకవైపు తెలంగాణలోని ప్రజలందరిని మద్యానికి బానిసచేసి మద్యం ద్వారా వచ్చిన నిధులతో సంక్షేమ పథకాలు అని పేర్లుపెట్టి తెలంగాణ ప్రజల ప్రాణాలు తీస్తు ఓట్లకోసం సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు తీసుకవచ్చారన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యమై వైద్య వ్యవస్థ మొత్తం పేదవాడికి అందకుండా ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వ వైద్య సౌకర్యాలపై ప్రజలకు నమ్మకం కోల్పోయి ప్రతీ వ్యక్తి తాను సంపాదించిన డబ్బుతోపాటు అప్పులుచేసి తమ పిల్లలను చదివించుకోవడం, వైద్యసౌకర్యాలకు ఖర్చు చేయడానికి వారి పూర్తిసంపాదన, భూములు, జాగలు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో అనునిత్యం ఓట్లకోసం మాత్రమే వాడుకుంటు వారిని మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంసాని బాలకృష్ణరెడ్డి, జూకంటి గణేష్, బంగారు మహేష్, గద్దరాజు, సర్పంచ్ కర్ణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ శైలజ రమేష్, ఉమ్మెంతల మల్లారెడ్డి, నీలం సిద్దులు, మ్యాకల రమేష్ పాల్గొన్నారు.

# కోనేటి గర్భాన కొలువుదీరిన అగస్థేశ్వరస్వామి

## వివిధ జిల్లాల నుండి జాతరకు పెద్దఎత్తున భక్తులు

## 18నుండి20వరకు గుట్టపై మహాశివరాత్రి జాతర

**మరిపెడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
కోరిన కోర్కెలు తీర్చే భక్త గ్రేసరుడు కోనేటి గర్భాన కొలువుదీరిన అగస్థేశ్వరుడు. ఈ ప్రాంత ప్రజలకే కాకుండా యావత్ తెలంగాణ మొత్తానికే చారిత్రాత్మక ప్రదేశంగా గుర్తింపు పొందిన దేవునిగా, అగస్థప్పయ్యగా పిలుస్తారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మూడురోజుల పాటు మహాజాతర నిర్వహిస్తారు. అనేక ప్రాంతాల నుండి స్వామివారిని దర్శించుకోవడం కోసం తెల్లవారుజామున మూడు గంటలకే భక్తులు గుట్టనేక్కి మొక్కులు చెల్లించుకుంటారు.

**స్థలపురాణం:**
త్రేతాయుగంలో అగస్థ మహర్షి విశ్వ కళ్యాణం కోసం అఖండ భారతావని పర్యటన చేస్తూ దక్షిణదిశవైపుగా ప్రయాణిస్తున్నప్పుడు మార్గమద్యలోని అబ్బాయిపాలెం గ్రామశివారు కొండపై శ్రీస్వయంభు శివలింగాన్ని ప్రతిష్టించి ప్రతినిత్యం గంగాజలంతో అభిషేకం చేయదలచి గంగామాతను ప్రార్ధించగా ఇక్కడ కోనేరులో గంగామాత కొలువైందని, కోనేరుకు కాశిలో ఉన్న గంగానదితో నిత్య ప్రవాహాదార ఉంటుందని కోనేటి గర్భానా మహాశివుడు కొలువై వున్నాడని పూర్వికులు తెలుపుతున్నారు. ప్రసిద్ధిచెందిన కొండచుట్టూ ప్రాంతాలలో ఔషధ మూలికలు, కమనీయ వృక్షాలతో ఈ ప్రాంతమంతా రమణీయంగా ఉంటుంది. ఈ మైదానప్రాంతం అగస్థ మహర్షి పేరు మీదనే ఆనాటి అగస్థప్పయ్య పాలెంగా ఏర్పడింది. ఆ తర్వాత కాలానుగుణంగా అబ్బాయిపాలెంగా పిలువబడుతుంది. ఈ ఊరిలో కొలువుదీరిన మహాశివునికి దేవాలయాన్ని ఏర్పాటు చేసి మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తూ భక్తులు జాగారం,ఉపవాసాలు చేసి ముక్తిని ప్రసాదించే భాగ్యాన్ని ఆ పరమశివుడు కల్పిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈమహాజాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని మౌళిక వసతులు ఏర్పాట్లు చేశారు. భక్తుల కొరకు ప్రత్యేకంగా అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు ప్రసాద్‌శర్మ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అగస్థేశ్వర స్వామిని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, వంటికొమ్ము అప్పిరెడ్డి, అబ్బాయిపాలెం సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, ఎండి అయూబ్‌పాషా తదితరులు దర్శించరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.





# మానుకోటలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

-భారీగా హాజరైన భక్తులు

-అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం





**మహబూబాబాద్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
జిల్లాలోని శ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి కళ్యాణం శనివారం అర్ధరాత్రి అంగరం వైభవంగా నిర్వహించారు. 22సంవత్సరాల తర్వాత వచ్చిన శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి చాలా విశేషమైనటువంటి రోజు. ఉదయం మూడు గంటల నుండి స్వామివారి దర్శనానికి భక్తులు తండోపతండాలుగా వచ్చారు. తెల్లవారుజామున అభిషేకం తర్వాత సర్వదర్శనం 11రుద్రములతో ఏకాదశి రుద్రాభిషేకములు జరిగాయి. శనిత్రయోదశి కలసిరావడం వలన నవగ్రహ పూజలు చాలామంది భక్తులు శనిపూజలు చేసుకున్నారు. రాత్రి 9గంటల నుండి స్వామివారి కళ్యాణం ఘనంగా జరిగింది. తలంబ్రాలు పడెంతవరకు భక్తులు శివనామస్మరణలో లీనమయ్యారు. స్వామివారికి లింగోద్వకాలంలో అర్ధరాత్రి 12గంటల నుండి 11రకాల ద్రవ్యములతో అభిషేకం నిర్వహించి వేలమంది భక్తులకు తీర్ధప్రసాదాలు అందించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు సుధాకరశాస్త్రి తెలిపారు.

# ఘనంగా మల్లన్న కళ్యాణోత్సవం

**జనగామ టౌన్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక మల్లన్న దేవాలయంలో యాదవసంఘం ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించినట్లు అఖిలభారత యాదవ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ హాజరై మల్లన్న కళ్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర క్యాలెండర్‌ను ఎంపి ఆవిష్కరించారు. ఈసందర్భంగా యాదవసంఘం నాయకులు ఎంపీని కలిసి సంఘం భవన నిర్మాణంకోసం సహాయం అందచేయాలని కోరగా వెంటనే రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారనానరు. కార్యక్రమంలోమున్సిపల్ వైస్‌చైర్మన్ రాంప్రసాద్, సంఘం జిల్లా కోకన్వీనర్ సాదం రాజయ్య, పట్టణ గౌరవ అద్యక్షులు కానుగంటి ముత్తయ్య, పట్టణ అధ్యక్షులు కానుగంటి శేఖర్, సంఘం జిల్లా నాయకులు ఆర్.మల్లయ్య, ఆర్.శ్రీశైలం, బనుక శివరాజ్‌యాదవ్, కూకట్ల మల్లయ్య, పులిగిల్ల మధు, కాశీ, అశోక్, మల్లయ్య, చంద్రయ్య, రాజు, గాజుల శేఖర్, తొట్టెనరేందరన, దండేబోయిన ధర్మేందర్, మారబోయిన ప్రకాష్, అశోక్,రాజేష్, శ్రీనివాస్‌తోపాటు కులసంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా లింగోద్భవ కార్యక్రమం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గుండ్లపహాడ్ శివాలయంతో పాటు మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా లింగార్చన, జాగరణతో పాటు లింగోద్భవ కార్యక్రమం ఆదివారం తెల్లవారు జాము వరకు నిర్వహించారు. దేవాలయ పూజారులు బెలిగిని మటం రాజకోటయ్య స్వామి, కొండా కృష్ణస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడంతో పాటు ప్రత్యేక బిల్వార్చనలు, పంచామృ తాల అభిషేకాలు నిరంతరంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అనేక గ్రామాల భక్తులు పాల్గొని శివరాత్రి పండుగ వాతావరణాన్ని ఘనంగా నిర్వహించారు. భజన కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# పోరాట యోధుడు యుగపురుషుడు చత్రపతి శివాజీ



**హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు**

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 19:**
చత్రపతి శివాజీ మహారాజ్ గోప్ప పోరాట యోధుడు యుగపురుషుడని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన చత్రపతి శివాజీ 396వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలకు ఆయన ఒక యుగ పురుషుడని తిరుగుబాటుకు ధైర్యసాహసానికి ఆయనోక చిరిత్రలో లిఖించిన వ్యక్తి అని వందల సంవత్సరాలు గడిచినా ఆయన జ్ఞాపకాలతో విధ్యార్థుల పాఠ్య పుస్తకాల్లో జీవిస్తూనే ఉన్నాడని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం మండల అధ్యక్షుడు కుడితాడి రాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఆరెకుల సంఘం జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ, ఉపాధ్యక్షులు సుక్కినే సధాకర్ రావు, హంగే బాస్కర్, హింగే రవిందర్, స్థానికి సర్పంచ్ నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎల్తూరి స్వామి, గొల్లె మహెందర్, వెంకటేశ్ యాదవ్, చింతల పల్లి సర్పంచ్ కుడితాడి అనిత, ఎంపిటిసి బొంకూరి రజిత రవిందర్, ఎంపిటిసి యశోధ, ఆరెకుల సంఘం నాయకులు రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, గోపాల్, చందర్‌రావు, నర్సింగం, హింగే రవి, గౌతమ్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా కలెక్టర్ సార్ నాకు పెన్షన్ ఇప్పించడి

**టేకుమట్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉడుత ఓదెలు యాదవ్ అనే నిరుపేద నాకు పింఛన్ ఇప్పించండి సారు అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌ను కోరారు. భాదితుడు ఉడుత ఓదెలు తెలిపిన వలన ప్రకారం తనకు పుట్టుకతోనే ఒక కన్ను కనబడేది కాదని, గత రెండు సంవత్సరాల క్రితం రెండో కన్ను కూడా పూర్తిగా పని చేయకుండా పోయిందని, గతంలో వికలాంగుల పింఛన్ 500 రూపాయల పోందేవాడినని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పింఛన్ రావట్లేదని ఓదెలు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు భార్య ముగ్గురు సంతానం ఉన్నారని తన భార్య మూగదని నిరుపేద కుటుంబంలో పుట్టిన తన పిల్లలను పోషి ంచడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నానని ఆయన బోరున విలపిస్తూ తెలిపారు. పింఛన్ మంజూరు కోసం గత కొన్ని సంవత్సరాలుగా సంబంధిత అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయానని, ఫింఛన్ మంజూరు కోసం వెళ్తే ఆధార్ కార్డుతో ఓపెన్ కావడం లేదని అధికారులు దాట వేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా వికలాంగుల పించను మంజూరు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రాను భాధితుడు ఉడుత ఓదెలు కోరారు.



# నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న ఆర్డీవోపై విచారణ జరిపించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



<u>కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:</u> ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా భూ బదలాయింపు చేసిన కొత్తగూడెం ఆర్డీవోపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చుంచుపల్లి మండలం సర్వే నంబర్ 158/1ఆ నుంచి 159/6ఆ/2 వరకు 6 ఎకరాల 20 కుంటల భూమితో పాటు ఇంకో ఆరున్నర ఎకరాలు భూమిని గిరిజనేతరులకు భూ బదలాయింపు చేయగా వారు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పంచాయతీరాజ్ చట్టాలకు వ్యతిరేకంగా వెంచర్లు వేసి ప్లాట్లు చేసి గిరిజనేతరులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అదే విధంగా లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల్లో కూడా నిబంధనలకు విరుద్ధంగా భూ బదలాయింపు చేశారని ఆర్డీవోగా స్వర్ణలత డ్యూటీలో చేరిన నాటి నుంచి చేసిన భూ బదలాయింపులపై కమిటీ వేసి విచారణ జరిపించాలని అన్నారు. అధికారులు స్పందించకుంటే లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, ఆకుతోట పవన్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు మాత్రమే ప్రజల కష్టాలు తెలుసు

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**



<u>కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:</u> కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌కు మాత్రమే ఇక్కడ ప్రజల కష్టాలు తెలుసునని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. చిరువ్యాపారులకు గిట్టుబాటు ధర కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. పట్టణ పరిధిలోని హెడ్డాఫీస్ సంతలో హాత్‌సే హాత్ అభియాన్ జోడో యాత్రను నిర్వహించారు. చిరువ్యాపారులను ఈ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పడుతున్న కష్టాలు వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాకు న్యాయం జరిగిందని ఆవేదనను వ్యక్తం చేశారు. అటు మోడీ, ఇటు కేసీఆర్ తెలంగాణ కష్టాలు తీర్చరని, కేవలం కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కష్టాలు తీరుతాయని, వచ్చే ఎన్నికల్లో హస్తం పార్టీని గెలిపిసేనతనే తెలంగాణ కష్టాలు తొలగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, వాలి, సుబ్బారెడినడ, బొజ్జ వెంకటస్వామి, వేలెటి వెంకటేశ్వర్లు, అక్బర్, రఘు, సారంగాపాణి, పుల్లూరి కుమార్, రాంమూర్తి, ఫైజుద్దీన్, శనగ లక్ష్మణ్, రాంనాయక్, ఫక్రుద్దిన్, మొద్దు శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థులకు మోటివేషన్ తరగతుల నిర్వహణ

<u>లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:</u>



త్రివేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాబోవు పదవ తరగతి పరీక్షలను ఉద్దేశించి విద్యార్థుల్లో దాగిఉన్న భయాందోళనలను, ఆత్మ న్యూనతా భావం తొలగించి మానసిక దృఢత్వం, అచంచలమైన నమ్మకాన్ని కలిగించేందుకు డబుల్ గిన్నీస్ బుక్ వరల్డ్ రికార్డు మోటివేటర్ వంగీపురం శ్రీనాధాచారీ మోటివేట్ చేయడం జరిగింది. అంతేకాకుండా 2021-22 విద్యాసంవత్సరంలో 10కి 10 పాయింట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, మాచ వరపు కోటేశ్వ రరావు, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్ సింగ్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, రమేష్, మంజుల పాల్గొన్నారు.



# ఐటిసిపై ఆరోపణలను ఖండించిన టిటిడిపీ మహిళా నాయకత్వం



<u>సారపాక ప్రభాతవార్త:</u> స్థానికంగా వేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఐటిసి పీఎస్‌పీడీ పేపర్ పరిశ్రమపై ఇటీవల టిటిడిపిపై నాయకురాలి పేరుతో చేసిన ఆ ంో ప్ ణ ల న్ ు బూర్గంపహాడ్ మండల టిటిడిపీ మహిళా నాయకులు ఖండించారు. వ్యక్తిగత ప్రయోజనాల కొరకు తెలుగుదేశం పార్టీ పేరు వాడుకోవడం సరికాదు అని తెలియజేశారు. ఐటిసీ పరిశ్రమ స్థానికంగా అనేక మందికి ఉపాధి కల్పించడంతోపాటు, సీఎస్ఆర్ నిధుల ద్వారా చుట్ట పక్కల ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న విషయం గమనించాలని కోరారు. గోదావరి వరదల సమయంలో ఐటిసి ఇచ్చిన ఆపన్న హస్తాన్ని ఎవరు మరువ వద్దు అని కోరారు. గోదావరి వరద బాధితుల పరామర్శ కొరకు సారపాక వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఐటిసి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడుతూ పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానిక నాయకులకు ఉందని తెలియజేసిన విషయం మరువ వద్దు అని తెలియజేశారు. పరిశ్రమ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇంకా పెంచాలి అని కోరడంలో తప్పులేదు కానీ ఇలా రైతులకి స్థానికులకు అన్యాయం చేస్తుంది అని రెచ్చగొట్టే ధోరణిలో ఆరోపణలు చేయడం గర్హనీయం అని తెలియజేశారు. పినపాక నియోజకవర్గం మహిళా నాయకులు ఆకుల పద్మ, మోతుకూరి లక్ష్మి, బెజ్జం రాణి, రాయపూడి నిర్మల, అంతోటి నిర్మల, కందుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.




# ఓటుహక్కుతో పాటు రక్తదానం చేసి ప్రాణాలు రక్షించే హక్కు కూడా యువతరానిది : బాలు

<u>కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:</u>




ఓటు హక్కుతో పాటు రక్తదానం చేసి ప్రాణాలు రక్షించే హక్కు కూడా యువతరానిదని యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు భిక్కులాల్ బాలు అన్నారు. రక్తదానంతో పాటు అవయవదానంపై యువత అవగాహన కలిగి ఉండాలని క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండపనేని సతీష్ అన్నారు క్లబ్ 8వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా టీవీపీఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గత ఏడు సంవత్సరాలుగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా సుమారు 15 వేల మందికి అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందించిన బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎం కన్నా, రాజేష్, నరేష్, ముజాఫర్, రవి, హేమంత్, రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐడీవోసీలో గ్రీవెన్స్‌డే

<u>కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:</u> స్థానిక సమీకృత జిల్లా అధికారుల సముదాయపు కార్యాలయంలో (ఐడీవోసీ)లో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నామని, అధికారులు సకాలంలో హాజరుకావాలని డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు.

# ఘనంగా శివపార్వతుల కల్యాణం

<u>కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:</u>



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న ఉపాలయం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వివాహ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామికి గంగా, స్వర్ణదుర్గ అమ్మవార్లను ఇచ్చి వేద పండితులు వివాహం జరిపించారు. శనివారం రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సులోచన దంపతులు, రెనోవేషన్ కమిటీ సభ్యులు తాటిపల్లి శంకర్‌బాబు దంపతులు, బోగా రవికుమార్, వడ్డెం సతీష్‌కుమార్ దంపతులు, తాళ్లూరి ధర్మారావు దంపతులు, మోడెం మోహన్‌రావు, పోలంపల్లి సురేందర్, కొయ్యడ నగేష్, సేవా సేమితి భక్తబృందం, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు విశేష స్పందన లభిస్తోంది

## ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా ప్రజలు



**ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**
భారతీయ రైల్వే యొక్క అత్యంత ప్రతిష్టాత్మక రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును 15జనవరి సికింద్రాబాద్, విశాఖపట్నం మధ్య ప్రవేశపెట్టారు. ఈ నెల వ్యవధిలో రైలు వినియోగదారుల నుండి ఉత్సాహభరితమైన స్పందన పొందింది. ఈ రైలు 4మధ్యంతర స్టేషన్లు అనగా వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రిలలో ఆగుతుంది. ఈ మధ్యంతర స్టేషన్లలో కూడా ప్రయాణీకుల నుంచి మంచి ఆదరణ, చాలా ఆశాజనకమైన స్పందన లభిస్తోంది. తెలంగాణలో ఖమ్మం చాలా ముఖ్యమైన నగరం, పగటిపూట ఈ ప్రీమియం ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మంచి ప్రయాణ సౌకర్యం లభించింది. ఖమ్మం నుంచి వరంగల్, సికింద్రాబాద్‌కు 1,182 మంది ప్రయాణీకులు ప్రయాణజంచగా, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం వైపు మరో 2,768మంది ప్రయాణీకులు ఏ రైలు ద్వారా ప్రయాణించారు. మరో వైపు విశాఖపట్నం వైపు నుంచి 1,274మంది ప్రయాణీకులు ఖమ్మం స్టేషన్‌కు రాగా, మరో 1,806మంది సికింద్రాబాద్ వైపు నుంచి ఖమ్మం వరకు ఈ వందే భారత్ రైలులో ప్రయాణీంచారు. మరో మాటలో చెప్పాలంటే, ఖమ్మం స్టేషన్ నుండి ప్రతి రోజు సగటున 95 మంది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతున్నారు. మరో 106మంది ప్రయాణీకులు ఖమ్మం స్టేషన్‌లో ప్రతిరోజు ఈ రైలు ద్వారా దిగుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక రైలును ప్రవేశపెట్టేనప్పటి నుండి, రైలు ప్రయాణీకకుల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. ఇరువైపులా '(సికింద్రాబాద్ నుండి విశాఖ, విశాఖ నుండి సికింద్రాబాద్)కు పూర్తి సామర్థ్యంతో నడుస్తుంది. 16 జనవరి 2023న రైలు సర్వీసును ప్రవేశపెట్టనప్పటి నుండి రైలు రెండు దిశలలో దాదాపు 140శాతం సగటు ఆక్యుపెన్సీ (ప్రయాణీకులు కూర్చునే సీట్ల సామర(్థ్యం) తో నడుస్తోంది. ఖమ్మం నుండి రైలు ప్రయానీకులు కూడా ఈ సెమీ హై స్పీడ్ రైలులో ప్రయాణించడానికి ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రయాణీకుల నుండి అందిన స్పందన చాలా సంతృప్తికరంగా ఉంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.... వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందిస్తున్న వేగం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఖమ్మం, చుట్టుపక్కల ప్రాంతాల రైలు ప్రయాణీకులకు అలాగే రెండు మార్గాలలో రైలు సేవలను ఇష్టపడే రీతుల్లో ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఒకటిగా నిరూపించబడింది. ఈ రైలు అన్ని విధాలుగా ప్రపంచ స్ధాయి సౌకార్యలను కలిగి ఉండి రైలు ప్రయానీకుల యొక్క ఆకాంక్షలను తీర్చగలిగింది.



**- వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశిష్టతలు....**

ప్రయాణాన్ని మరీంత సౌలభ్యంగా, సౌకర్యవంతంగా చేయడానికి ఆధునిక సౌకర్యాలతో నవంకూర్చబడింది. అమర్చబడింది. జీపీఎస్ అధారిత ప్రయాణీకుల సమాచార వ్యవస్తతతో (ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టం) ప్రారంభించబడింది. ఆటోమెటిక్ స్లైడింగ్ డోర్లను కలిగిఉంది. ప్రతి కోట్‌లో రిక్లైనర్ రసీట్లు, ఎగ్జిక్యూటీవ్ క్లాస్లోసీట్లు (180డిగ్రిలో) తిరిగే అదనపు సౌకర్యం. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ అలారంబటన్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్లు, సౌకర్యవంతమైన, సురక్షితమేన ప్రయాణం కోసం అన్ని కోచ్‌ల్లో సీసీ టీవీ కెమెరాలను అమర్చారు. అదనంగా కోచ్‌ల వెలువల ప్లాట్సారమ్ వైపు కూడా కెమెరాలు ఏర్పాటు చేశారు. అన్ని కోచ్‌ల మధ్య రాకపోకలకు సులభతరంగా ఉండేందుకు మూసివేసిన గ్యాంగ్వేలతో ఏర్పాటు, అన్ని ఎలక్ట్రికల్ క్యూబికల్స్, టాయిలెట్లలో మెరుగైన అగ్నిమాపక భద్రత ప్రమాణాలు, టచ్ ఫ్రీ సౌకర్యాలతో ఆధునిక బయో వాక్యూమ్ టాయిలెట్లు, ప్రయాణీకులు సమాచారం, ఇన్ఫోటైన్మెంటును వ్యాప్తి చేయడానికి ప్రతి కోచ్‌లో పెద్దసైజు (32) డిస్ప్లేయూనిట్లు, ప్రతి కోచ్‌లో 4అత్యవసర విండోలు అమర్చబడి ఉంటాయి. ఆటోమెటిక్ రైలు రక్షణ వ్యవస్థ కవచ్ యొక్క ఆధునాతన భద్రత అమర్చబడింది.

**- వందే బారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయోజనాలు....**

వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన, అనుకూలమైన పగటిపూట ప్రయాణ సౌకర్యం, మొట్టమొదటిసారిగా ఆకర్షవంతంగా రూపొందించబడిన, పూర్తిగా ఏసీ సర్వీస్, రైలు వినియోగదారులకు మెరుగైన అనుభూతితో కూడిన ప్రయాణ సౌకర్యం, ఆదివారం మినహా వారంలో 6రోజులు పగటి వేళ నడుస్తుంది. ఇతర రవాణా మార్గాలతో ప్రయాణ సమయాన్ని పోల్చితే ఇది అతి తక్కువ ప్రయాణ సమయం.

# వేతనాల పెంపు మల్టీపర్పస్ విధానం రద్దు

## -నేడు సారపాక గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర



**సారపాక, ప్రభాతవార్త :**
మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, అందరినీ పర్మినెంట్ చేయాలని, బిల్ కలెక్టర్లు కారోబార్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని కోరుతూ.. ఈనెల 12 నుంచి సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు పాలకుర్తి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్రకు మద్దతుగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్దమ్మ తల్లి గుడి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి తెలిపారు. పాదయాత్ర జయప్రదం కోసం సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్మికులతో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు రావలసిన మూడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. గోదావారి వరదల సమయంలో ఒక నెల వేతనం అదనంగా చెల్లిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్మాన్ని ప్రదర్శిస్తుందని ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల అనుసరిస్తునన ద్వందనీతికి వ్యతిరేకంగానే పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పాదయాత్రలో పంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయద్రం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు యాకోబు, చారి, పద్మ, వెంకటమ్మ, సిఐటియు భద్రాచలం పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం జిల్లా నూతన సంవత్సర 2023క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన సంవత్సర 2023 క్యాలెండర్ రాష్ట్ర మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ రవాణా శాఖ మంత్రివర్యులు చేతుల మీదుగా క్యాలెంబర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అక్‌మ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వేణుగోపాల్, గౌరవాద్యక్షులు కె కోటేశ్వరరావు, హౌస్ బిల్లింగ్ చైర్మన్ ఎండి సలీం, గౌరవ సలహాదారులు మామిడి బాబురావు, అసోసియేట్ అధ్యక్షులు రామారావు, వైస్ ప్రెసిడెంట్ వై వీరారెడ్డి, జిల్లా ట్రెజరర్ ఎస్వీ ప్రసాద్, టౌన్ అధ్యక్షులు గంగన్న, హౌస్ బిల్డింగ్ కార్యదర్శి టి పంతులు, గౌరవాధ్యక్షులు కె వెంకటేకశ్వర్లు, ఎస్‌కె జానీమియా, రఫీ యుద్దీన్ రహీం, అబ్బు రాములు, శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కష్టపడే తత్వం అంటేనే ఉత్తమ ఫలితాలు లభిస్తాయి

**ఖమ్మం విద్యావిబాగం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**



శ్రీనివాసనగరంలోని రెజొనేన్స్ ఎన్‌వియం పాఠశాలలో 10వ తరగతి విద్యార్ధుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ఖమ్మం 3వ టౌన్ సీఐ సర్వయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. కష్టపడి చదివినప్పుడే ఉన్నత ఫలితాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలతో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ధనాల రాధా, స్కూల్ డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమ, ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనాత్నరు.

## జీకేఎఫ్‌తో ఒప్పందం కుదుర్చుకున్న రాయల్ ఫౌండేషన్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
మంచిర్యాల జిల్లా కేంద్రంగా నవయువకుల నేతృత్వంలో ఏర్పాటు చేయబడి అనేక సామాజిక సేవ కార్యక్రమాలలో ఎంతో చురుకుగా ఉంటూ, తనదైన పాత్రను పోషిస్తున్న రాయల్ బయోడైవర్సిటీ ఫౌండేషన్ అనే సంస్థ ఇక నుండి బహుళ ప్రయోజనాలు కలిగినటువంటి పేదరిక నిర్మూలన, పరామవరణ పరిరక్షణ, రైతుల ఆర్థిక అభ్యునతి, ఉద్యోగ కల్పన, మహిళ సాధికారతను సాధించటం కోసం జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ భద్రాచలం సంసథను సంప్రదించటంతో పాటు, అనేక మారుల చర్చలు జరిపిన అనంతరం కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్ నిమిత్తం సంస్థతో కలిసి పని చేయటానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో జీకేఎఫ్ సంస్థ అధినేత ఎస్‌కే.ఎంపాషా సమక్షంలో రాష్ట్ర కోర్డినేటర్ ఎర్ర కృష్ణ, ఆర్‌బిఎఫ్ సంస్థ చైర్మన్ రాయల్‌పాల్ మోరే మాట్లోడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో హాట్ టాపిక్‌గా మారిన గ్లోబల్ వార్మింగ్ లేదా వాతావరనాన్ని వేడెక్కటానికి కారణమైన గ్రీన్ హౌస్ వాయువులను తగ్గిచడం లేదా విడుదల కాకుండా చూడటం ప్రస్తుత తరాలతో పాటు రాబోయే తరాలకు కూడా ఎంతో అవసరం.

# ప్రజా గోస బిజెపి భరోసా ఉద్యమంలా సాగాలి

## అధికార పార్టీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19:** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధిస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోసా శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాలు ఒక ఉద్యమంలా సాగాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం తూర్పు నియోజక వర్గంలోని 39వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జి మాదాసు శ్యాం అధ్యక్షతన నిర్వహించిన కార్నర్ సమావేశానికి ముఖ్య అతిదులుగా కుసుమ సతీష్ బాబు, అచ్చ విద్యాసాగర్, వన్నాల శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే డివిజనలో 2015వ సంవత్సరం సాకరాశికుంట ఎస్సీ కాలనీకి వచ్చి డబుల్ బెడ్రూమ్స్ నిర్మించి కొబ్బరికాయ కొట్టి మీతోనే కల్లు గుడాలు తాగుతానని మాట ఇచ్చిన కెసిఆర్ ఎక్కడున్నాడో అధికార పార్టీ ప్రజప్రతి నిధులకే తెలియాలని అన్నారు. సాకరాసి కుంట స్థలం 14 ఎకరాలు కబ్జాకు గురై చుట్టూ ఉన్న దలితులు కనబడకుండా ప్రహారి నిర్మించిన బిఆర్ఎస్ నాయకునికి ఎమ్మెల్యే అండదండలు ఉండడం సిగ్గుచేటని అన్నారు. ప్రహారి నిర్మాణంతో చూట్టూ ఉన్న ఇండ్లల్లో వర్షాలు వచ్చినప్పుడు పందులతో, పాములతో రోగాలతో స్వైర విహారం చేయాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, మన్‌కి బాత్ జిల్లా ప్రబారి పుప్పాల రాజెందర్, రాష్ట్ర నాయకులు మార్టిన్ లూథర్, పుప్పాల శ్రీనివాస్, ఓం ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, చింతం రాజు, అపురూపు అజినీష్, డివిజన్ అధ్యక్షులు మాచర్ల రవిందర్ కార్యదర్శి కారంపుడి ఉమేష్, తూర్పు సోషల్ మీడియా ఇంచార్జి ఇనుముల అరుణ్, ఒబిసి మోర్చా డివిజన్ అధ్యక్షులు పొనుగోటి జక్కన్న, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు ఆకుల శ్రీవాణి, బూత్ అధ్యక్షులు కలువాల కాహుల్, పట్ల సాగర్, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా హోమం.. మాస కళ్యాణం..

**చిల్పూర్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూరు గుట్ట గ్రామం మండలంలో ఆదివారం శ్రీ స్వామివారి శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని హోమం, మాస కళ్యాణంను అత్యంత వైభవంగా ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సభ్యులు, ఆలయ ముఖ్య అర్చకులు బ్రాహ్మణపెల్లి రవీందర్‌శర్మ, అర్చకులు ఎస్.రంగాచార్యులు, ఎస్.కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా రావణ వాహనసేవ




**ఐనవోలు,ప్రభాతవార్త** మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఉదయం రావణ వాహనసేవ సాయంత్రం రథోత్సవం పురవీధి సేవ,రథాంగ హోమం ఘనంగా నిర్వహించారు.ఉత్సవ విగ్రహాలను వాహనసేవల్లో మాడవీదుల్లో ఊరేగించారు.దేవరులను వాహనసేవలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయగా భక్తులు రథాన్ని లాగుటకు పోటి పడ్డారు.కార క్రమంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, అర్చకులు నందనం భానుప్రసాద్‌శర్మ, నరేష్‌శర్మ, నందనం మధుశర్మ, వేదపారాయణదారు గట్టు పురుషోత్తమశర్మ, విక్రాంత్, వినాయక జోషి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాలను దర్శించుకున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు




**కమలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మండల కేంద్రంలోని కమలాపూర్, అంబాల, మాదన్న పేట, శ్రీరాముల పల్లి, గునిపర్తి తదితర గ్రామల్లోని శివాలయాలను రాష్ట్ర కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బల్మూరి వెంకట్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహింహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆ మహాదేవుని ఆశిస్సులతో ప్రజలందరూ సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వచ్చే సంత్సరం వరకు తెలంగాణలో సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ పార్టీ అధికారింలోకి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కుటుంబ పాలన పోయి స్వేచ్ఛా స్వాతంత్ర్యం కలిగిచ్చే రాహుల్ గాంధీ పాలన రావాలని రాష్ట్ర ప్రజలు ఆ కాలేశ్వరున్ని ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండపు చరణ్ పటేల్, టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ తౌటం రవిందర్, జిల్లా ఉపాధ్యాక్షులు దేశిని ఐలయ్య, మండల నాయకులు కుంభంపాటి ప్రసాద్, పాక రాజు, కొండపాక మనీష్, అనిల్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్, జమ్మికుంట నాయకులు కాసుబోసుల వెంకన్న, రాకేశ్, తాజ్, రాజు, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేడ్కర్ సంఘం కమిటిలో ముగ్గురికి స్థానం

**కమలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19:** తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ సంఘం కమిటి హన్మకొండ జిల్లా అంబేడ్కర్ సంఘం నూతన కమిటి ప్రకటనలో జిల్లా ఉపాద్యక్షులుగా పుల్ల హేమంత్ కుమార్, జిల్లా సహాయ కార్మదర్శిగా గాజుల సరేశ్, కార్యదర్శిగా ఇనుగాల రాములును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ వారి మీద నమ్మకంతో భాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర జిల్లా నాయకులకు సంఘం భాద్యులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలియ జేశారు. అంబేడ్కర్ ఆశయాలను బ్రతికిస్తూ ప్రజల్లోకి తీసకెల్తూ ధలితులను ఐక్యతతో పటిష్టం చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# వైభంగా శివపార్వతుల కళ్యాణం



**వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 19:** మహాశివరాత్రి పండగ పురస్కరించుకుని మండలంలోని వేలరు రుద్ర రామేశ్వరాలయం, కమ్మరిపేటలోని కోటి లింగాల గుడులలో శివ పార్వతులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మల్లికుదుర్ల పాలక వర్గం తరుపున పర్పంచ్ గోదన రాజిరెడ్డి దంపతులు స్వామి వారికి కోలాటాలు నృత్యాలలు డప్పు చప్పుల్లు డిజే సౌండ్లతో అంగరంగ వైభవంగా తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. మండలంలోని శివాలయాలు శివ పార్వతులు కళ్యాణ వేడుకలు శివ నామ స్మరంనతో భజనలతో మారుమోగాయాయి. ఈ వేడకలకు మల్లికుదుర్ల ఎంపిటిసి వెంకటేశ్వర్లు, పేరబోయిన రవి యాదవ్, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చత్రపతి శివాజి జయంతి వేడుకలు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 19:** మండల కేద్రంలోని దామెర గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో చత్రపతి శివాజి 396వ జయంతి వేడుకలు జిల్లా కార్యదర్శి అంబీర్ శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా సంఘం గౌరవ అధ్యక్షులు మోరె బాపూరావు మాట్లాడుతూ భారత దేశానికి ఓ యుగ పురుషుడని తిరుగుబాటుకు ధైర్యసాహసానికి ఆయనోక చిరిత్రలో లిఖించిన వ్యక్తి అని వందల సంవత్సరాలు గడిచినా ఆయన జ్ఞాపకాలతో విధ్యార్థుల పాఠ్య పుస్తకాల్లో జీవిస్తూనే ఉన్నాడని అన్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వలిగె శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు ఆధార్ పంధి శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి అంబీరు రాములు, కోశాధికారి కరట్లపల్లి నగేశ్, గ్రామ ఆరెకుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు వసంతాలకు కలుసుకున్న పూర్వ స్నేహితులు

### గురువులకు పాదాభివందనాలు చేసిన శిశ్యులు

### ముల్కనూర్ కేంద్రంగా స్నేహితుల కోలాహాలం



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 19:** మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1982 సంవత్సరానికి చెందిన నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న పూర్వ విధ్యార్థులు ఒకే చోట కలుసుకుని కోలాహాలం సృష్టించారు. ఆదివారం ముల్కనూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో స్థానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పూర్వ విధ్యార్థుల సమ్మేలనం సమావేశానికి స్నేహితులు అందరూ హాజరయ్యారు. ఈ సంధర్బంగా తమకు చదువు చెప్పి విధ్యా బుధ్దులు నేర్పిన గురువులకు పూజలు నిర్వహించి పాధాభి వందనాలు చేసి గురుభక్తిని చాటుకున్నారు. 1982సంవత్సరం పదవ తరగతికి చెందిన బ్యాచ్‌లో 76మంది విధ్యార్థులకు 42మంది హాజరు కాగా స్వర్గస్థులైన 11మంది విధ్యార్థులకు కృతజ్ఞతతో మౌనం పాటించారు. స్వర్గస్తులైన విధ్యార్తుల కుటుంబ సభ్యులకు ఆర్ అండ్ బిఎస్ ఈ భానోతు లక్ష్మణ్ ఆద్వర్యంలో హార్థిక సహాయం అందజేశారు. ఈ వేడుక విజయవంతం కావడానికి సహాయ సహాకారాలు అందించిన సత్యనారాయణ సార్, వంగ మల్లన్న, అచ్చు శ్రీనివాస్, చిదురాల సధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గురువులు మన్మోహన్ రెడ్డి, సుధర్శన్ రెడ్డి, నారాయణ సార్, ఫిజికల్ డరెక్టర్ తిరుపతి రెడ్డి, విధ్యార్థులు అయితె శ్రీనివాస్, కంకటి సదానందం, మిఠాయి శ్రీనివాస్ స్వామి, కాసగోని బాస్కర్, మాడిశెట్టి కుమార స్వామి తదితర స్నేహితుల బృందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరమార్శించిన బిఆర్ఎస్ నాయకులు

**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 19:** గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని నక్కల పల్లి గ్రామానికి చెందిన చిదుల సదయ్య(50) అనోరోగ్యంతో మృతిచెందగా స్థానిక కార్పోరేటర్ భర్త బిఆర్ఎస్ నాయకులు ఈదురు విక్టర్ ఆద్వర్యంలో పలువురు నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతంలో కాదు..! ప్రజా క్షేత్రానికి రండి..!!

**- ఒక్కడి స్వార్థం కోసం దోషులుగా నిలవొద్దు - ఫోన్ ఆన్ చేసి నిర్భయంగా మాట్లాడండి**

**- సిండికేట్ గణేష్‌తోనే మున్సిపాలిటీలో చిక్కులు - విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియ**



ఇల్లెందు, ప్రభాతవార్త :
అజ్ఞాతంలో కాదు.. ప్రజా క్షేత్రానికి రండి.. మీ సమస్య ఉంటే చెప్పండి పరిష్కరిస్తాం అంటూ ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపై అవిశ్వాస తీర్మానం లేఖ జిల్లా కలెక్టర్‌కు ఇచ్చి, అప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిన కొందరు బీఆర్ఎస్ కౌన్సిలర్లను ఉద్దేశించి ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఇల్లెందు మున్సిపాలిటీ నెంబర్ ఒన్ స్థానంలో నిలిచింది. దేశంలోనే 18వ స్థానాన్ని కైవసం చేసుకుంది. అంటే ఇక్కడ మూడేళ్లలో జరిగిన అభివృద్ధి నిదర్శనమన్నారు. 60 ఏళ్లుగా ఇల్లెందు ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో ఇల్లెందుకు నిధులు రాబట్టి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇల్లెందులో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని దాని కోసం రూ.30.05 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇప్పుడు రోజూ తాగునీరు వచ్చే పరిస్థితి చేరిందని వివరించారు. కొత్తగూడెం కలెక్టరేట్ ప్రారంభానికి వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి రూ.25 కోట్లు మున్సిపాలిటీకి కేటాయించారని, కేటీఆర్ మరో రూ.14.76 కోట్లు ఇచ్చారని అన్నింటిని కలిపి పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇల్లెందు మున్సిపాలిటీ పాలకవర్గంలో మనస్పర్థలు రావడంతో కూర్చోబెట్టి మాట్లాడామని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే రాజకీయ పరిణామాలు ఇల్లెందు మున్సిపాలిటీపై పడుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ఇల్లెందుపై దృష్టి పెట్టారని, అప్పటి నుంచి ఇల్లెందులో అలజడి మొదలైందన్నారు. కౌన్సిలర్లు తమకున్న సమస్య చెప్పాలి, గతంలో హెచ్చరించాం, ప్రజాక్షేత్రంలో ఉండి కొట్లాడాలి అలా కాకుండా ఎక్కడో ఇతర రాష్ట్రంలో ఉండి, ఇల్లెందుకు రాకుండా, ఎవరి మీద కొట్లాడుతున్నారని ప్రశ్నించారు. అవిశ్వాస తీర్మనంపై సంతకాలు చేసిన వారిలో కౌన్సిలర్ జేకే శ్రీను ఇక్కడే ఉన్నారు. వారెందుకు బయటకు వెళ్లారని అన్నారు. 21వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత భర్త కొండపల్లి గణేష్ (సిండికేట్ గణేష్) ఇల్లెందు మున్సిపాలిటీలో లేని సమస్యను స్వలాభం కోసం సృష్టించారని ఎమ్మెల్యే ఆరోపించారు. ముగ్గురు, నలుగురు కౌన్సిలర్లను మాయమాటలతో తీసుకెళ్లి, కనీసం ఫోన్ ద్వారానైనా సంప్రదించకుండా, సోషల్ మీడియాలో పోస్టులు మాత్రమే పెడుతున్నారన్నారు. ప్రలోభాలు లేకుంటే నిర్బంధించకుంటే ప్రజా క్షేత్రం లోకి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎవరి వత్తిడి లేకుంటే ఎందుకు ఫోన్లు అందరివీ స్విచ్ ఆఫ్ చేశారని ప్రశ్నించారు. కొండపల్లి గణేష్ నడిపిస్తున్నాడని, ఆయన అందరు కౌన్సిలర్లను గెలిపించలేదని, పార్టీ గుర్తుతో, పార్టీ నాయకుల కృషితో గెలిచిన వారేనన్నారు. ఫోన్లు ఆన్ చేసి నిర్భయంగా మాట్లాడాలని, ఎవరు నిర్బంధించారో వచ్చి తెలపాలన్నారు. అజ్ఞాతంలో ఉన్న కౌన్సిలర్లు తాము ఆశించే అవిశ్వాసం న్యాయమైతే ఇల్లెందులో ఉండి కొట్లాడాలని హరిప్రియ అన్నారు. వెనక ఉండి నడిపిస్తున్న శక్తుల మాటలు నమ్మొద్దని ఒక్కడి స్వార్థం కోసం దోషులు కావద్దని హితవు పలికారు. కారకులైన వారిపై పార్టీ పరంగా, న్యాయ పరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్సీ తాతా మధుపై అసత్య మాటలు తగదన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ అప్పగించే పనిని పార్టీకి ప్రజలకు వారధిగా పని చేశారని కొనియాడారు. మనస్సాక్షికి తెలుసు గెలుపుకు ఎవరు కృషి చేశారో తాతా మధుపై అసత్య ప్రచారాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. మున్సిపాలిటీకి కోరం కనకయ్య దూరం అయ్యాడని, అభివృద్ధికి అడ్డుపడే విధంగా కౌన్సిలర్లను ఆటాడిస్తున్నారన్నారు. రానున్న కాలంలో పట్టణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 6న అవిశ్వాస తీర్మానం లేఖ ఇచ్చారు. ఆ తర్వాత వెళ్లి పోయారు. పార్టీ నిశితంగా అన్ని పరిశీలిస్తుందని తెలిపారు. పార్టీని అస్థిర పరచాలని చూస్తే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఏ నిర్ణయం తీసుకున్నా వారు అనుభవించాలన్నారు. ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని వేసి చర్చలకు పంపిస్తే వారి అడ్రస్ ఎక్కడ ఉన్నారో తెలియక చివరకు రెండు మార్లు వెళ్లాక లభించగా, 21వ వార్డు కౌన్సిలర్ సరిత మాత్రమే మాట్లాడారని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీకి వచ్చే పేరు ప్రతిష్టను వ్యక్తిగత ప్రయోజనం కోసం కొందరు శక్తులు సంవత్సర కాలంగా కుట్రలు పన్ను తున్నారన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలు రూఢీ చేస్తే బయటకు వెళ్తేందుకు సిద్ధమ న్నారు. ప్రజలు ఇబ్బంది పడొద్దని, చెడు తీసుకు రావొద్దని ఆలోచనతో సహనంతో ఉన్నామన్నారు. దుష్ట శక్తులు భాగస్వాములై అమాయకులైన కౌన్సిలర్లను వాడుతున్నారని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తి గత విమర్శలకు దిగారని అన్నారు. పార్టీని తిట్టినా ఎవరూ ఖండించక పోవడం శోచనీయమన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు ఎన్నికలకు పని చేశారు, ఆరోజు కులం గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని, బలమైన శక్తి ఉండటంతోనే ఇలా ప్రవర్తిస్తున్నారని డీవీ అన్నారు. తన తప్పులు ఉంటే తనపై చర్య తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, రైతుబంధు సభ్యుడు పులిగండ్ల మాధవరావు మాట్లాడగా, కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, 1,2,4,5,11,20,22 వార్డుల కౌన్సిలర్లు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# కొమరారంలో కొనసాగుతున్న దీక్షలు



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు మండలం కొమరారంలో ఇల్లెందు రెవిన్యూ డివిజన్, కొమరారం మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు ఆదివారానికి 19వ రోజుకు చేరింది. ఈనెల 1న ప్రారంభమైన దీక్షలు నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎదళ్లపల్లి సావిత్రి దీక్షల్ని ప్రారంభించారు. దీక్షలో పోలేపల్లి నాగలక్ష్మి, తనకం పద్మ, ఇర్ప సమ్మక్క, గరుడపల్లి స్వర్ణ, అల్లి కరుణ, కోరం రాణి, పల్లె మల్లికాంబ, మునిగాల సౌందర్య, ముద్దుశెట్టి లక్ష్మి, ఆకారపు అస్మిత, ధారావత్ మాధవి, కుంజ సుమలతలు కూర్చున్నారు. దీక్షల్లో బాదావత్ సాల్కి, అజ్మీర మంగా, ఏనుగుల హైమవతి, ఏనుగుల రజిత, బుర్ర ఉపేంద్ర, కోడి సుజాత, నాలి కృష్ణవేణి, దొంతు మౌనిక, సమ్మెట యమున, బానోత్ రాంబాయి, రడం పద్మ, బాదావత్ లక్ష్మి, ఆవునూరి సింధు, భూక్య చాంది, పాల్గొని దీక్షల్ని ప్రారంభించారు. దీక్షలకు వాంకుడోత్ శంకర్ అధ్యక్షత వహించగా, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు, డివిజన్ నాయకులు కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చా, పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు సావిత్రి మాట్లాడుతూ 19 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం రాలేదని అన్నారు. చాకలి ఐలమ్మ వారసత్వం కలిగిన తెలంగాణ జిల్లా మనదని, ఇల్లెందు రెవిన్యూ డివిజన్, కొమరారం మండలం సాధించే వరకు పోరాటం ఆగదని తెలిపారు.




## ఇల్లెందు మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదివారం ఇల్లెందు మున్సిపాలిటీలోని పలు వార్డులో పర్యటించారు. వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఒకటో వార్డులో వీధుల్లో పాదయాత్ర చేసి ప్రజల్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండో వార్డులో కూడా పర్యటించి ప్రజా అవసరాలను గుర్తించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీ పాషా, 1వ వార్డు కౌన్సిలర్ వార రవి, రెండో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, ఆయా వార్డుల పెద్దలు పాల్గొన్నారు.

## 21న ఆయుర్వేద వైద్య శిబిరం

ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియా కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు, ఇల్లెందు పరిసర గ్రామ ప్రజలకు ఉపయోగ పడే విధంగా ఈ నెల 21న ఇల్లందులో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. జేకే కాలనీలోని సీఈఆర్‌క్లబ్‌లో ఆయుర్వేద ప్రత్యేక నిపుణులు విశ్వనాథ మహర్షి ఉదయం 10 గంటల నుంచ 2 గంటల వరకు పరీక్షిస్తారని తెలిపారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాటు, పట్టణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తగుమూల్యంతో మందులు కూడా ఇస్తారని తెలిపారు. షుగర్, పక్షవాతం, చర్మ, ఎయిడ్స్, సంతానం కొరకు, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షిస్తారని తెలిపారు.

## శ్రీ ఉమా గణపతి శివాలయంలో అన్నదానం



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు పట్టణంలోని ఆమ్ బజార్‌లోని ఉమా గణపతి శివాలయంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో మూడు వేల మందికి పైగా భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పార్వతి పరమేశ్వరుల దర్శనం చేసుకొని భక్తులు పునీతులయ్యారు. భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీ సభ్యులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చందా చక్రధర్, వై.మధు, జి.సురేష్, ఆర్.శంకర్, పి.రాజు, ఎస్.మహేష్, ఎన్.ఆనందరావు, ఎస్.సుబ్బారావు, కె.భాస్కర్, వై.మనోజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం విజయవంతమైంది.

## శ్రీకాశీ విశ్వేశ్వర శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్న నగర మేయర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారు జామున గ్రేటర్ వరంగల్ మహానగరం కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్‌తో పాటు స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, అకేన వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శాంతికల్యాణ మహోత్సవం

దమ్మపేట, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)
మండల కేంద్రం దమ్మపేటలో గల అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలలో భాగంగా భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి స్వామివారి శాంతి కల్యాణ మహోత్సవం భక్తజన సందోహం మధ్య వైభవోపేతంగా జరిగింది. అదే విధంగా ఆలయంలో ఆదివారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శివకల్యాణ వేడుక



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్థానిక కోనేటిబజార్‌లో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచాయతన దేవాలయంలో శివకల్యాణ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. రాత్రి మంగళవాయిద్యాల మధ్య, వేద మంత్రాల నడుమ, భక్తజన సందోహంతో కల్యాణక్రతువు జరిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణంను తిలకించారు. అదే విధంగా స్వామివారికి ఆదివారం తెల్లవారుజామున లింగోద్భవ సమయంలో ప్రత్యేక పంచామృతాలతో అభిషేకాలు జరిపారు.

## డ్రిప్‌ఫిట్టర్స్ ఎన్నిక

దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ):
మండలంలో వ్యవసాయదారుల సౌకర్యార్థం పనిచేస్తున్న పలువురు డ్రిప్ ఫిట్టర్స్ యువకులు ఆదివారం ఓ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వ్యవసాయ దారులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, డ్రిప్ పనులలో తగిన సూచికలు, రేట్ల విషయాలను ఒకే విధంగా నిర్ణయించు కొని వ్యవసాయ దారులకు అందుబాటులో ఉండేందుకు ఈ సంఘం అందుబాటులో ఉంటుందన్నారు. డ్రిప్ ఫిట్టర్స్ అధ్యక్ష ,కార్యదర్శులుగా పర్సా సత్యనారాయణ,తుర్లపాటి సత్యనారాయణ, కోశాధికారిగా బుర్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బలుసు గోపి తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆరేపల్లి కృష్ణ,గద్దల కృష్ణ,ఉన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఖిలావరంగల్, ఫిబ్రవరి19, (ప్రభాతవార్త):
నేషనల్ హెల్త్‌మిషన్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న సుమారు 15వేల మందికి ఎటువంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని ఏఐటియుసి ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్‌ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను మరిచి కాంట్రాక్టు ఉద్యోగస్తుల మాటే ఉండదని అన్ని ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఉద్యోగస్తుల కష్టాలు పట్టించుకోకుండా వారిని వెట్టిచాకిరి చేయించుకుంటూ ఇప్పుడు మాట మార్చి పర్మినెంట్ ఉద్యోగాలు చేసే చట్టం తమ పరిధిలో లేదనిన ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అనడం చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రప్రభుత్వం 2016లో జీవోనెంబర్ 16ను విడుదల చేసి అందులో నేషనల్ హెల్త్‌మిషన్ ఉద్యోగులను మాత్రం ఎందుకు చేర్చలేదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలని లేనియెడల న్యాయం జరిగే వరకు పోరాడుతాం అన్నారు. ఫిబ్రవరి 22న హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముందు తలపెట్టిన నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.నర్సింహ, డిప్యూటి సెక్రటరి బాబుయాదవ్, రాష్ట్రకమిటీ సభ్యులు సంగీత, దేవరాజ్, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు ఆటల పోటీలు



దమ్మపేట, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):
పెన్షనర్స్ డే పురస్కరించుకొని మండల కేంద్రం దమ్మపేటలో విశ్రాంత విశ్రాంత ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఆటల పోటీలతో పాటు సాంప్రదాయ పాటలు, మంగళ హారతులు, ప్రకృతి సంబంధిత పాటలు పాడారు. ఈ ఆటల పోటీలు ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని ఇచ్చాయని విశ్రాంత ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పోటీలకు జడ్జిలుగా విజయలక్ష్మి, డి లక్ష్మయ్య, అజయ్‌కుమార్‌లు వ్యవహరించగా కార్యక్రమంలో సిహెచ్ సూర్యనారాయణ, బుచ్చి వెంకట్రావు, మహ్మద్ అలీ, ప్రసాద్, హైదర్, డి సరోజిని, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి



దమ్మపేట, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):
రామదండు హిందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకను దమ్మపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మందలపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో వద్ద చిత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు హిందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామదండు హిందు ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్ద కొండయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాగుల చందు, మదన్, పానుగంటి గణేష్, సాయి, పందేటి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):
ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందని ప్రగతి శీల మహిళ సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనం కష్టంగా మారిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది మందికి ఐరిష్ కళ్ళు లేవని బోగస్ కార్డుల పేరుతో అనేక నిబంధనలు పెట్టి రేషన్ కార్డులను తొలగిస్తున్నారని అన్నారు. కొత్త కార్డులు ఇవ్వక ఉన్నవి తొలగిస్తుండటంతో అనేక మంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి టి దుర్గ, కె భూలక్ష్మి, గోకినేపల్లి గంగ, కె లక్ష్మి, జి రాణి, సరోజిని, సీత, బంగారమ్మ, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.




## చక్రస్నానంతో ముగిసిన ఉత్సవాలు



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త)
మండల కేంద్రంలో కొలువైఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా చివరి రోజున ప్రత్యేక అభిషేకాలు,మహాపూర్ణాహుతి, త్రిశూల స్నానం, ధ్వజావరోహణం ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారిఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధులలో ఊరేగించారు. అనంతరం నిర్వహించిన పవళింపుసేవ భక్తులనుఆకట్టుకున్నది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉత్సవాలు విజయ వంతంగా ముగియటంతో పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల వారికి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఆలయ మేనేజర్ పి.వి.రమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## షర్మిలమ్మను అరెస్ట్ చేయడం పిరికిపందచర్య

దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ):
వైయస్సార్ తెలంగాణపార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ పాదయాత్రను అడ్డుకుని అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిబంద చర్యగా భద్రాద్రి జిల్లా వైయస్సార్‌టిపి అధ్యక్షులు సోయం వీరభద్రం ఆదివారంఖండించారు. కొమ్ముగూడెంలో ఆయన మాట్లాడుతూ యంయల్‌ఏ శంకర్ నాయక్ ప్రజలకు చేయాల్సి పనులను చేయలేదంటూ నిలదీయడం ఓ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిలమ్మ మాట్లాడటం తప్పా...? అన్నారు. ప్రభుత్వ బలంతో, గూండాగిరి చేసి అధికారులతో అరెస్ట్ చేయడం అంటే ఇది ప్రజాస్వామ్యమా...? లేక నిరంకుశత్వమా...? అని ప్రశ్నించారు. షర్మిలమ్మ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల వైయస్సార్‌టిపి అధ్యక్షులు నెట్టా రామకృష్ణ, సోయం కృష్ణ,పెంకి వెంకటేశ్వర్లు,పానం ధర్మయ్య,యెలికే నరసింహారావు, ఏసుపాదం,వాడే చక్రవర్తి, సతీష్,చాపా జోగారావు,తదితరులున్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు టేబుల్‌గేమ్స్



దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ):
పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో ఉన్న విశ్రాంతి ఉద్యోగులకు ఆ సంఘ మండల అధ్యక్షులు రావెల్లి అజయ్‌కుమార్ అధ్యక్షతన టేబుల్‌గేమ్స్ ను ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కొరకు నూతన ఒరవడి కోసం ఆటలు,పాటలు, వివిధ రకాల మానసిక ఉల్లాసభరితమైన కార్యక్రమాలను మొదటిసారిగా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పురుషులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆటలు,పాటలు పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమితమైన మానసిక సంతోషాన్ని పొందగలిగామన్నారు. కార్యక్రమంలో సిహెచ్ సూర్యనారాయణ, వెంకట్రావు, విజయలక్ష్మి,మహ్మద్ అలీ, సాయిప్రసాద్,సరోజిని.,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఎస్ఐ చేయూత



**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19**
దివ్యాంగులకు తనవంతు సహకారాన్ని అందించే క్రమంలో ట్రైసైకిళ్లతో పాటు కృత్రిమ కాళ్లను అందజేస్తూ విధుల నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాల్లో మరుకుగా పాల్గొంటున్న వైనమిది. సింగరేణి మండలం కొత్తకమలాపురంకు చెందిన చంద్రకాని సరవయ్య, జైత్రాంతండాకు చెందిన దారావత్ సూర్య, ఉసిరికాయలపల్లికి చెందిన భూక్యా దేవళి వివిధ కారణాలతో కాళ్ల కోల్పోయి ఇబ్బందులు పడుతున్న క్రమంలో వారి సమాచారాన్ని తెలుసుకున్న ఎస్ఐ పి రామారావు స్పందించారు. ఖమ్మం రోటరీక్లబ్ , ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఖమ్మం వారి సహకారంతో ఇటీవల శిబిరం నిర్వహించి కొలతలు నిర్వహించి జైపూర కృత్రిమ కాళ్లను అందజేసారు. బాధితులు రోటరీక్లబ్, ఎన్ఆర్ఐ పౌండేషన్, కారేపల్లి ఎస్ఐ రామారావులకు కృతజ్ఞతలు తెలిపారు ఇటీవల ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి గిరిజన కుటుంబాలకు సేవా సంస్థల సహకారంతో రగ్గులను అందజేసారు. అదేవిధంగా దివ్యాంగులు ఎవరైనా ట్రైసైకిళ్ల ఇతర సదుపాయాలు అవసరమైన వారు ఎస్ఐ ను సంప్రదిస్తే వారికి సంబందించిన సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సహకారం ఉంటుందని చెప్పారు.




# రహదారి మార్గానికి బిటి ఏర్పాటుకు ఎంఎల్ఏకు వినతి



**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19**
సింగరేణి మండలం గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వరస్వామి వారి ఆలయానికి వెళ్లే రహదారి మార్గంలో కిలోమీటరున్నర మెటల్ రోడ్డుకు బిటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు,నాయకులు ఎంఎల్ఏను కోరారు. గేటుకారేపల్లి ప్రధాన రహదారి నుండి శ్రీరామలింగేశ్వరస్వామి వారి ఆలయం వరకు కిలోమీటరున్నర మెటల్ రహదారి ఉంది. ఈ మార్గంగుండా రైతులు పొలాలకు, దేవాలయానికి వెళ్లేందుకు వినియోగిస్తారు. మహాశివరాత్రితోపాటు ఇతర పండుగ వేడుకల్లో భక్తులు శివాలయానికి వెళ్లాలంటే దుమ్మధూళితో ఇబ్బందికరంగా మారింది. ఈ రహదారి మార్గానికి కిలోమీటరున్నర బిటి నిర్మాణం పూర్తి చేస్తే ఎంతో సౌకర్యం కలుగుతుంది. కాగా శివరాత్రి రోజున వైరా శాసనసభ్యులు లావుడ్యారాములు నాయక్ ఆలయాన్ని సందర్శించగా గ్రామస్తులు,రైతులు బిఆర్ఎస్ నేతలు గుడి వద్ద రహదారి మారా ్గన్ని చూపించటంతోపాటు భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్నానవాటిక ఏర్పాటుచేయాలని కోరారు. స్పందించిన ఎంఎల్ఏ మౌలిక సదుపాయాలతో పాటు రహదారి ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## పలు సమస్యలను ఎంపి దృష్టికి తీసుకెళ్లిన బిఆర్ఎస్ నేతలు

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19**



సింగరేణి మండలానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ నేతలు బత్తుల శ్రీనివాసరావు, సొసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్‌లు ఆదివారం ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావును కలసి మండల సమస్యలను గురించి వివరించారు. రహదారి సౌకర్యంతోపాటు పలు అభివృద్ధిపనులకు సంబందించి ఎంపి నిదుల ద్వారా పూర్తి చేయాలని కోరగా ఎంపి సానుకూలంగా స్పందించారని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం విజయవంతం



**వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
వైరా బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్యశిబిరం 92వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. శరత్ మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. బోడేపూడి వైద్యశిబిరం ద్వారా 92 నెలల క్రితం నుండి షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెలరోజులకు సరిపడా మందులను కేవలం రూ.100లకు అందిస్తున్నారు. సుమారు 750 మంది రోగులు బోడేపూడి వైద్యశిబిరం ద్వారా ప్రతి నెలా వైద్యసేవలను పొందుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, షుగర్, బిపి మదులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, వైద్యశిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, తోటనాగేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, మాదినేని రజిని, గుడిమెట్ల మోహన్‌రావు, సామినేని నర్సింహారావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి, యనమద్ది రామకృష్ణ, కంటి ఆసుపత్రి వైద్య బృందం, విక్రమ్‌సింగ్, నితిన్, అనిల్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం




**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19**
మహాశివరాత్రి సందర్భంగా కారేపల్లిలో గల పెద్దమ్మతల్లి దేవాలయంలో ఆదివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి నిర్వాహకులు మండెపూడి శ్రీనివాసరావు పర్యవేక్షణలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మాదారం ఎంపిటిసి భాగం రూపానాగేశ్వరరావు దంపతులతోపాటు పలు జంటలు పీటలపై కూర్చుని కళ్యాణాన్ని నిర్వహించారు భారీ సంఖ్యలో మహిళలుహాజరై కళ్యాణాన్ని తిలకించారు. అదేవిధంగా గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వరస్వామివారి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో దేవాలయ కమిటీ చైర్మన్ చింతనిప్పు రాంబాబు దంపతులు, సీఎల్పీ నేత మల్లు భట్టీవిక్రమార్క దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు మందూరి రవి దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు భారీగా హాజరై కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ మహోతనసవానికి దేవాలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి మంచి శుభ ఫలితాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవదాయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన మదన్‌లాల్



**వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో అనంత వెంకటేశ్వరరావు, కళావతి దంపతుల మనువడు భవదీప్ అన్నప్రాసన్న వేడుకలకు వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాజరై చిన్నారి భవదీప్‌ను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య,కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్, మందూరి కోటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మేడూరి రామారావు, కారుకొండ బోస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న స్నానాల లక్ష్మీపురం జాతర

**వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో వేంచేసి ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం నందు శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రెండో రోజు ఆదివారం కావడం వలన భక్తులు దేవాలయాన్ని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చింతనిప్పు రాంబాబు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని, ఈ మూడు రోజులు తిరునాళ్ళు ప్రశాంత వాతావరణంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహిస్తామని అన్నారు.



శ్రీ కాశ్మీర మహాదేవక్షేత్రంలో

# ఘనంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణం

**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ గ్రామంలో వేంచేసియున్న శ్రీ కాశ్మీర మహాదేవక్షేత్రంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ జాతరలో భాగంగా జాయింట్ వీల్ ఆకర్షణగా నిలిచింది. ఈ జాతరను మూడు రోజులు నిర్వహించడం విశేషం. కోలాట ప్రదర్శన, మ్యూజికల్ నైట్ డ్యాన్స్ ప్రదర్శన, మ్యూజిక్, మ్యాజిక్ షో, 43 అడుగుల భారీ ప్రభను దేవునితో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్‌విడి. ప్రసాద్, చైర్మన్ శివలీల కృష్ణ, నారాయణరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, కాకిత రామారావు, రవి, ధర్మకర్త మండలి బోబోలు అప్పారావు, లక్ష్మణరావు, సత్య, మాణిక్యాలరావు, సాయిని రామారావు, ఆలయ పూజారి సురేష్ శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# మండలంలో ఎమ్మెల్యే సండ్ర, ఎం.పి నామా పర్యటన

**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

కల్లూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో, కల్లూరు వేణుగోపాలస్వామి ఆలయ కమిటి చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు (శ్రీనివాసరావు) – లక్ష్మిల మనుమరాలు రాహుల్, విహితల కుమార్తె నామకరణం, బారసాల కార్యక్రమంలో ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు మండల కేంద్రంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగం దర్శనంతో పాటు యోగా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇ బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైసస మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, ప్రముఖులు గుర్రం తిరుమలరావు, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, చారుగుండ్ల అచ్యుతరావు, కాటంనేని రమణయ్య, శ్యామ్, మేకల కృష్ణ, చారుగుండ్ల వెంకటేశ్వరరావు, మురళి, సర్పంచ్‌లు రావి సూర్యనారాయణ, గంగవరపు శ్రీనివాసరావు, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, రాచమళ్ళ నాగేశ్వరరావు, ఉబ్బన వెంకటరత్నం, పోట్రు కిరణ్, సరాబు వెంకటేశ్వరరావు, సిహెచ్. కిరణ్, యం. పిచ్చిరెడ్డి రాజయ్య, బ్రహ్మకుమారీ కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ అవినీతి పాలనను అంతమొందించడమే బిజేపి లక్ష్యం

**నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు**

**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

కేసీఆర్ అవినీతి పాలవను అంతమొందించడమే బిజేపి లక్ష్యం అని బిజేపి పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలోని శక్తి కేంద్రం నందు రాయల రమేష్ అధ్యక్షతన జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజల వద్దకే చేరువవుతున్నామని అన్నారు. ప్రతి ఊరికి, ప్రతి గల్లీకి బిజేపి విధానాన్ని వివరిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణలోకి రానీయకుండా ముఖ్యమంత్రి అడ్డుపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పాలన పట్ల ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడి పరిపాలన రాష్ట్రంలో కూడా బిజేపి అధికారంలోకి వస్తే డబుల్ ఇంజన్ సర్కార్ తెలంగాణ మరింత అభివృద్ధి పుంతలు తొక్కుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ గడ్డపై కాషాయపు జెండా రెపరెపలాడటం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లమండల నరేష్, బిల్లుపాడు శక్తి కేంద్ర ఇంఛార్జిలు రాయల రమేష్, నాయకులు వేమలు వెంకట్రామయ్య, కాంపాటి పుల్లారావు, నల్లగట్ల కుటుంబరావు, దీవెన నారాయణరావు, సత్యం, వినోద్, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రుపట్ల ఎంపిటిసినుపరామర్శించిన డాక్టర్ మట్టా రాగమయి



**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

చంద్రుపట్ల గ్రామ ఎంపిటిసి కుక్కా నాగమ్మ ఇటీవల అనారోగ్యంపాలై విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు యాసా వెంకటేశ్వరరావు, ఏనుగు సత్యంబాబు, కాటంనేని వీరభద్రరావు, తూము నరసింహారావు, లింగనబోయిన పుల్లారావు, వార్డు సభ్యులు తిప్పారెడ్డి, రామ నరసింహారావు, కోలా సతయం, తిప్పారెడ్డి జగ్గయ్య, గంధం చిరంజీవి, తిప్పారెడ్డి నరసింహారావు, కుక్కా రానా, జెట్టి ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అంజనాపురం శివాలయం (ఆంజనేయస్వామి ఆలయం)లో మహాశివరాత్రి సందర్భంగా శనివారం అర్ధరాత్రి ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా శివలింగానికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా తయారుచేసిన మంచుకొండలో శివుని విగ్రహం ఎంతగానో ఆకట్టుకుంది. క్రొవ్వొత్తులతో ప్రమిదలు వెలిగించి దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సత్తెమ్మతల్లి ఆలయంలో డా.మట్టా దంపతులు ప్రత్యేక పూజలు



**సత్తుపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మండలంలోని కిష్టారం, చెరుకుపల్లి గ్రామాలలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గ అమ్మవారు, శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయాలలో ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, డా. రాఘమయి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ నరకుల్ల అప్పారావు, మాజీ సర్పంచ్ బొమ్మారెడ్డివిజయ్ కుమారెడ్డిలు దంపతులకు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో చెరుకుపల్లి సర్పంచ్ ఇర్ప లలిత, ఎంపిటిసి కృష్ణారావు, కిష్టారం వైస్ సర్పంచ్ కొలపనేని ధనుంజయ్‌రావు, సత్తెమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ నరుకుళ్ల అప్పారావు, ఎక్స్ సర్పంచ్ బొమ్మారెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, జయరాజు, వెచ్చ రాంప్రసాద్,, దూరిశెట్టి శ్రీను, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఎండి. కమల్‌పాషా, పల్లె రామకృష్ణఅర్వపల్లి సందీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుంచపర్తి శివాలయంలో మహాఅన్నదానం

**సత్తుపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

వేంసూరు మండలంలోని కుంచపర్తి గ్రామంలో మహా శివరాత్రి



సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య



అతిధులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ మరాధపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సిడిసి డైరెక్టర్ పుచ్చకాయల శంకర్‌రెడ్డి, ఎంపిటిసి గొర్ల శ్రీనివాసరెడ్డి, కంటె వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, నాయకులు మాదిరెడ్డి పుల్లారెడ్డి, దొడ్డా వెంకట కృష్ణారెడ్డి, మారోజు సురేష్, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, కూకలకుంట శ్రీను, కుక్కపల్లి రాజా, సర్పంచ్ కొరకొప్పుల వెంకటేశ్వరరావు, అరెంపుల వెంకటేశ్వరరావు, రవి, కిన్నెర, రత్నకుమార్, నెల్లూరు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రహ్మయ్య జన్మదినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాల విజయమ్మ సమక్షంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కేక్ కట్‌చేసి అందరికి పంచారు. భారీ సంఖ్యలో తరలి వచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు భాణాసంచా కాల్చుతూ ఆనందోత్సవాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి,



మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడపు రాజేష్, స్థానిక వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కనమర్లపూడి రాము, వెన్నబోయిన శ్రీను, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కుండా శ్రీనివాసరావు, సామాల కోటేశ్వరరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, డేగల నర్సింహరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, ఖాలీద్, ఆదాం తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలం లోని అన్ని గ్రామాలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య జన్మదినోత్సవం వేడుకలు బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

# బిజేపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టాలని సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ బండి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ సమావేశం పార్టీ నాయకుడు రచ్చ నర్సింహరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రజల మధ్య కులం, మతం పేరుతో విద్వేషాలు రెచ్చ గొడుతూ ఓట్ల రాజకీయం చేస్తోన్నదని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని



భ్రష్టుపట్టించే విధంగా ప్రభుత్వాలను కూల్చే విధంగా బిజేపి పార్టీ చేసున్నదని ఆయన ఆరోపించారు. బిజేపి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టనీయమని ఆయన అన్నారు. బిజేపి పార్టీ అనుసరిస్తున్న అరాచక, మతోన్మాద విధానాల పై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పర్చాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, రాసాల కనకయ్య, సిరికొండ ఉమామహేశ్వరీ, బెల్లం లక్ష్మి, గంజికుంట్ల వెంకటయ్య, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, శివరాజు, శీలం అప్పారావు, పెద్దిరాజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తుంది

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

క్రీడాకారుల మధ్య క్రీడలు ఐకమత్యంను పెంపొదిస్తుందని టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. మహాశివరాత్రి పర్వదినోత్సవంను పురస్కరించుకుని బోదులబండ గ్రామం నందు రాయల యువసేన ఆధ్వర్యంలో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదివారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు



ఆయన బహుమతులను అందచేసారు. అనంతరం టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావును క్రీడాకారులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చుకూరి నాగరాజు, యుతవజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు చిట్టా సైదిరెడ్డి, పగిడికత్తుల సుదర్శన్, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాధ్, వీరబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో జర్నలిస్టుల ఇళ్ళ సమస్య పరిష్కారిస్తా

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సహకారంతో జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు ఉన్నం బ్రహ్మయ్యను పలువురు జర్నలిస్టులు కల్సి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌ను ఉన్నం బ్రహ్మయ్య కట్ చేసి అందరికి పంచారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఇళ్ళ స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, సదరు ఇళ్ళ సమస్యను పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందరరెడ్డి త్వరలోనే పరిష్కరిస్తారని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అత్తులూరి హనుమంతరావు, పోలంపల్లి నాగేశ్వరరావు, శివరాజు నర్సింహరావు, గొలుసు ఆంజనేయులు, మల్లెల ఉపేందర్, రేగూరి



శ్రావణ్‌కుమార్, తుమ్మ ఉపేందర్, గంధం రామచందరరావు తదితరులు పాల్గొన్నారు.




## పుడ్ ప్రాసెస్ యూనిట్ల, మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభం



*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు అన్ని రంగాల్లో పురుష/లతో పాటు సమానంగా రాణిస్తున్నారని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని జూపెడ, దమ్మాయిగూడెం గ్రామాల్లో పీఎంఎప్ఈ పథకం ద్వారా మంజూరైన కారం, పిండి, గానుగ నూరె మిల్లు యూనిట్లను ఆదివారం ఆయన చేతల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్క మహిళ స్వయం ఉపాధి యూనిట్లను పెట్టుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. అనంతరం బీరోలు గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ప్లాంట్ లిపిడ్ కంపెనీ సహకారంతో మహిళ సంఘాలచే ఏర్పాటు చేసిన మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దీని ద్వారా మిర్చిని నేరుగా కొనుగోలు చేసారని తద్వారా తూకం పారదర్శకంగా ఉండి రవాణా, హమాలీ ఖర్చులు తగ్గించుకుని దళారీల చేతిలో రైతులు మోసపోకుండా పంటను సులువుగా విక్రయించవచ్చని వెల్లడించారు. కొనుగోలు జరిగిన 24గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని, ఇది రైతులకి లాభదాయకంగా ఉంటుందని వివరించారు.

***– మానసిక వికలాంగుల కేంద్రం ప్రారంభం....***



పాలేరు నియోజకవర్గంలోని మానసిక వివకలాంగుల కేంద్రం నిర్వహణ, రవాణా, భోజన సదుపాయం కోసం ప్రతి నెల తన వంతుగా రూ. 1లక్షా 8వేలను మండల మహిళ సమాఖ్య ఖాతాలో జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి చెప్పారు. తొలుత మనాసిక వికలాంగుల కేంద్రంను ఆయన ప్రారంభించారు. కాగా స్వయం సహాయ సంఘాలను బలోపేతం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న సెర్ప్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాలన, డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం అలివేలు మంగ, సర్పంచులు లంజపల్లి మోహినమ్మ, వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, హరితరెడ్డి, దేవేందర్‌రెడ్డి, బిక్షంనాయక్, ఆలస్యం నాగేశ్వరరావు, ఏవో సీతారాంరెడ్డి, ఏఈవో రమేష్, సీసీలు బండ్ల నాగేశ్వరరావు, రవి, కొండబాల సావిత్రి, బెల్లం అనిత, వెంకన్న, దేవసుందరం, లబ్దిదారులు బొల్లికొండ సునీత, రామతార, గ్రామ దీపికలు, రైతులు పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని వీరుడు చత్రపతి శివాజి

*మరిపెడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:*

భారతదేశంలో జరిగిన సుమారు 390యుద్దాలలో గెలుపుతప్ప ఓటమి ఎరుగని మహావీరుడు చత్రపతి శివాజి అని అతన్ని ఆదర్శంగా తీసుకొని యువతి,యువకులు ముందుకెళ్లాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఎల్లంపేట గ్రామంలోని చత్రపతిశివాజి యూత్ ఆధ్వర్యంలో మహారాజ్ చత్రపతిశివాజి 393 జయంతి వేడుకలను కెక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అ మొగల్‌సామ్రాజ్యాన్ని ఎదురించిన యెదుడు శివాజి అని కొనియాడారు. శివాజి చరిత్రను భావితరాల వారికి అందించడం అందరి బాధ్యత అన్నారు.

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**-మున్సిపల్ అధికారులతో**

**ప్రభుత్వ విప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19ః** మణుగూరు మున్సిపాలిటీలోని అన్ని రకాల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత ప్రస్తుతం జరుగుతున్న, జరగబోయే అభివృద్ధి పనుల గురించి సమీక్ష జరిపారు. మణుగూరు మున్సిపాలిటీకి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులతో అవసరమైన అన్ని రకాల అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ భవన నిర్మాణం, కట్టువాగుపై నాలుగు వంతెనలు, మినీ ట్యాంక్‌బండ్ చుట్టూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో పాటు పలు అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని పనులు త్వరగా పూర్తి చేసి పనులు వెంటనే ప్రారంభిం చాలన్నారు. మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డును వెడల్పు చేయాలని, మణుగూరులో పాత నేల బావి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ ఇంజనీయర్ సత్య నారాయణ, వర్కు ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## వద్దిపేట గ్రామంలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**-మాజీ ఎమ్మెల్యే, బిజెపీ ర్రాష కార్యదర్శి కుంజా సత్యవతి**

**చర్ల ప్రభాతవార్త:**



ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌లలో భాగంగా ఆదివారం చర్ల మండలంలో ఉంజుపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ ఇర్పా అంజిబాబు అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యురాలు కుంజా సత్యవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుమూల గిరిజన గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు, గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వద్దిపేట గ్రామంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వద్ది పేట గ్రామంలో గ్రామ ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కనీసం తాగడానికి నీటిని ఇవ్వలేని నిద్రమత్తులో ఉందని గత ఆరు నెలల ముందు వద్దిపేట గ్రామ పర్యటన నిమిత్తం వచ్చిన జిల్లా కలెక్టర్ వద్దిపేట గ్రామంలో బోరు వేయిస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు బోరు వేయకపోవడంతో గ్రామ ప్రజలు త్రాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వాధికారలు, కలెక్టర్ స్పందించి వద్దిపేట గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చాలని, ఈ సందర్భంగా కోరారు. అంతకంటే ముఉందు ఉంజుపల్లి గ్రామంలో జరిగిన ప్రజా గోస బిజెపి భరోసా క్యాక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రిని గద్దె దింపి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో భద్రాచలం నియోజకవర్గంలో గెలిపించాలని, భద్రాద్రి రాముని గడ్డ మీద కాషాయ జెండా ఎగరవేయాలని ప్రజలను, కార్యకర్తలను కోరారు. గ్రామపంచాయతీకి నిధులు, గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు, సిసి రోడ్లు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, వీటన్నిటిని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మించారని అన్నారు. సొమ్ము కేంద్రానిది, సోకు కేసీఆర్‌ది అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రజా వైద్యం కోసం బీబీ నగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారు. పల్లె నుంచి పట్టణానికి అక్కడి నుంచి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్లకు మంజూరు చేసిన ఘనత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేష్, మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, బూత్ అధ్యక్షులు బోడిక గంగరాజు, సోమరాజు, పోనేం రాజేష్‌కుమార్, కార్యదర్శి ఆలెం సమ్మయ్య, సున్నం గంగరాజు, ఎండవల్లి శేషగిరి, చిడెం గోపి, సీనియర్ నాయకులు సాధం లొకనాథం, ముత్తారం, రత్తయ్య, మేడిపాల్ కోసం రమేష్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ మహామేళా

**భద్రాచలం ప్రభాతవార్త:**

తపాలా శాఖ స్కీములపై పొదుపు ఖాతాలపై ప్రజలతో అవగాహన కలిగిం చుటక కొరకు 5 రోజుల పాటు అన్ని పోస్ట్ ఆఫీసులలో ఉద్యోగులు మేళా నిర్వహి స్తున్నారు. భద్రాచలం ప్రధాన కార్యాలయం, భూపతి రావుకాలనీ, రామాలయం తపాలా కార్యాలయాలలో వివరాలు తెలుసుకోవచ్చు, సేవింగ్స్, రికరింగ్, టర్మ్ డిపాజిట్లు, సుకన్య, సమృది ఇంకా అనేక పొదుపు ఖాతాలలో పొదుపు చేయడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కార్యక్రమంలో ఏఎస్‌పి సుచెందర్, పోస్ట్ మాస్టర్ రామ్‌మోహన్ రావు, ఏపిఎం ప్రసాద్‌రెడ్డి, భాస్కర శాస్త్రి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## మోతె గడ్డ ఆలయ ఆదాయం రూ.12,63,328

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె గడ్డ వీరన్న స్వామి శివరాత్రి కళ్యాణోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం వీరభద్రుని ఆలయంలో హుండీ లెక్కింపు ఆలయ కమిటీ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ ఏడాది ఆలయ ఆదాయం రూ.12,63,328 అని తెలిపారు. గత సంవత్సరం రూ.10,17,873 ఆదాయం రాగా గత సంవత్సరం కంటే సుమారు రెండు లక్షల పైచిలుకు ఆదాయం ఎక్కువ వచ్చినట్లు ధృవీకరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, ఆలయ ఈవో, ఆయల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## తారకరత్నకు నివాళి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

నందమూరి కుటుంబసభ్యుడు, సినీ హీరో నందమూరి తారక రత్న అకాల మృతికి తెలంగాణ రాష్ట్ర నాటక రంగ సంస్థల సమాఖ్య జిల్లా సంయుక్త కార్యదర్శి కొమరం దామోదర్‌రావు తన సంతాపాన్ని తెలిపి తారక రత్న చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. సీతనగరం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు పిలకా నాగేందర్‌రెడ్డి, ముక్కెర రాంబాబు, ఆకుల కృష్ణార్జునరావు, ఆకుల రామారావు, ఎగ్గడి ప్రభాకర్, సంతపూరి నర్సింహారావు, కర్రి భాస్కర్, గోసంగి కిరణ్, పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మరిడమ్మ జాతర



**-దుమ్ముగూడెం శ్రీముత్యాలమ్మ గుడి నుండి ప్రబలలో భారీ ఊరేగింపు**

**-మరిడమ్మకు సారే ప్రసాదాలు తీసుకెళ్ళిన దేవాలయ**

**-మరిడమ్మకు మొక్కులు చెల్లించిన భక్తులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం దుమ్ముగూడెం ఆధ్వర్యంలో శ్రీమరిడమ్మ జాతరను ఆదివారం వైభవంగా నిర్వహించారు. శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ముగిసిన 5వ రోజు శ్రీముత్యాలమ్మ చెల్లెళ్లో ఒకరైన మరిడమ్మ వారి జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా దుమ్ముగూడెం వాస్తవ్యులు బైరెడ్డి జానకీరామారావు, రామరత్నం దంపతుల జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీరతో, పూలమాలలతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా అభిషేకములు, పుష్పాలంకరణ, కుంకుమ పూజాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు, బాణా సంచా చెక్క బజనలతో ప్రభను ఊరేగింపుగా తీసుకుని అఖండ దీపంతో ములకపాడు గ్రామంలో శ్రీమరిడమ్మ అమ్మవారి చెట్టు వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి, సారె, ప్రసాదాలను భక్తులు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు మరిడమ్మ వారి జాతరలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, మాజీ దేవాలయ అధ్యక్షులు, గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

